
# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 12, జనవరి 2023 | 16 పేజీలు


## మన ఊరు మనబడి పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



2లో...




# కేసీఆర్ పర్యటనలో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్



మహబూబాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు మహబూబాబాద్ జిల్లా రానున్న నేపథ్యంలో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి సిఎం కేసిఆర్ రానున్న సందర్భంగా ముగ్గురు ఎస్పీలు, నలుగురు అదనపు ఎస్పీలు, 17 మంది డిఎస్పీలు, 63 మంది సిఐలు, 160 మంది ఎస్ఐలు, మొత్తం 1600 మంది పోలీసు అధికారులు, సిబ్బందులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో కలెక్టరేట్, పార్కింగ్ స్థలం, హెలిప్యాడ్ నిలిపే స్థలం తదితర ప్రాంతాలను పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

# నడికూడలో బీజేపీ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి అధ్యక్షతన రైతు నిరసన దీక్ష చేపట్టారు.గత సంవత్సరం నడికూడ పరకాల మండలాల గ్రామాల్లో అకాల వడగండ్ల వర్షాలు పడి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించనందున నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,నియోజక వర్గ ఇంచార్జ్ విజయచందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి,సిరంగి సంతోష్‌కుమార్ గుజ్జ సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు రైతుల అభివృద్ధి కోసం అనేక సబ్సిటులు ప్రవేశపెడుతుంటే అబద్ధపు మాటలతో రైతులను మోసం చేస్తూ ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు.గత సంవత్సరం నడికూడ మండల పరిధిలోని గ్రామాల్లో వడగండ్ల అకాల వర్షంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.సీఎం కేసీఆర్ వచ్చి రైతులను ఆదుకుంటారని రైతులు ఆశపడ్డారని కాని మంత్రుల బృందం చోటా మూటా నాయకులు వచ్చి పంటలను పరిశీలించి వెంటనే రైతులకు సహాయం చేస్తామని చెప్పి వెళ్ళిపోయారని ఈ రోజు వరకు సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు రైతులకు పరిహారం అందలేదన్నారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన ఫసల్ భీమా కనుక సీఎం కేసీఆర్ అమలు చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రైతుల బాధలు పట్టవా అని ప్రశ్నించారు.రైతుల కోసం బాధపడుతున్నట్లు నటించారని విమర్శించారు.ఇప్పటి వరకు తన నియోజక వర్గంలో ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం అందించకుండా రైతులను ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు.నష్టపరిహారం చెల్లించకుండా రైతులను ఓటు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని అన్నారు.ఈ రైతుల నిరసన దీక్ష ఎమ్మెల్యే అడ్డుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిరసన ఆగలేదని శిభిరాలు ఏర్పాటు చేసుకుని నిరసన చేపడుతామని హెచ్చరించారు.బీజేపి ఒక కార్యక్రమంగా తీసుకొని మండల,జిల్లా అధికారులకు మెమొరాంగం ఇచ్చామని ప్రభుత్వం కేవలం 5 వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందన్నారు.దీనికి జీవో కూడా లేదన్నారు.మీము డిమాండ్ చేసినట్లుగా ఒక ఎకరాకు మిర్చి రైతులకు లక్ష రూపాయలు,మక్క,ఇతర పంటలకు యాభై వేల రూపాయలు రైతులకు చెల్లించాలని బీజేపిడిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కాచం గురుప్రసాద్, ఎర్రం రామన్న, ఆర్పీ జయంత్‌లాల్, దేవునూరి మేఘనాధ్, మార్త భిక్షపతి, పుట్ట రవిందర్, మల్లారెడ్డి,మహేందర్ రెడ్డి, గురజాల శ్రీరామ్ రెడ్డి, సంఘ పురుషోత్తం బీజేపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి...



- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. మన ఊరు- మన బడి పనుల అభివృద్ధిపై కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఇంజనీరింగ్ జిల్లా విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల అభివృద్ధి, సాంకేతిక విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు. ఆలస్యంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల వారిగా సంబంధిత అధికారుల పంచాయతీ అధికారుల సమన్వయంతో మోడల్ స్కూల్స్, ఉపాధిహామీ పనులను మండల స్పెషల్ ఆఫీసర్లు సర్పంచ్‌లతో సమన్వయము చేసుకొని పనులు త్వరగా పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వివిధ మండలాల స్పెషల్ ఆఫీసర్లు, డీఈవో ఎండి అబ్దుల్‌హై, ఎంఓఎంబీ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఈఈలు, డీఈలు ఏఇలు పాల్గొన్నారు.

# అడవిలో ఐటిడిఏ పీవో బైక్‌పై ప్రయాణం

-ఆలయాల అభివృద్ధికి దోహదపడుతా

-మినీ జాతర పనులను చేపట్టాలి -ఐటిడిఏ పీవో అంకిత్



తాడ్వాయి ప్రభాతవార్త: భక్తులకు కొంగుబంగారమైన సమ్మక్క సారలమ్మ జాతర సమీపించిందని ఆలయాల అభివృద్ధి కోసం పనులను పరిశీలించేందుకు తాడ్వాయి మండలంలోని దొడ్ల గ్రామంలో సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు బైక్‌పై బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో పూజారి బండిపై ఏటూరునాగారం ఐటిడిఏ పీవో అంకిత్ ప్రయాణించారు. మేడారంలోని ఊరట్టం రోడ్డుపై ప్రయాణించి దొడ్ల గ్రామాన్ని చేరుకున్నారు. దట్టమైన అడవీ ప్రాంతంలో పీవో బైక్‌పై వెళ్లడం సంచలనం అయ్యింది. చరిత్రలో లేని విధంగా ఐటిడిఏ పీవో బైక్‌పై వెళ్లడం ములుగు జిల్లాలోని ఆయ శాఖ ఆధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. పీవో వెళ్లిన విషయం ఆయ శాఖ అధికారులకు తెలవడంతో అన్ని శాఖల అధికారులు పరుగులు తీసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని చెప్పిన తరుణంలో పీవో బైక్‌పై వెళ్లడం, పనులను పరిశీలించేందుకు పూజార్లు సైతం వెంట వెళ్లారు. దీంతో దొడ్ల గ్రామంలోని గోవిందరాజు ఆలయం చుట్టూ చేపట్టే పనులను చూడాలని పీవో తెలిపారు. ఎన్నడూ కానివిని ఎరుగాని తరుణంలో ప్రాజెక్ట్ అధికారి బైక్ పై వెళ్లడం ఆసక్తికరంగా ఉంది.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 26మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త: కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలలో 26మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న 86కిలోల గంజాయి పట్టివేత

- మామునూర్ ఏసిపి ఎ.నరేష్ కుమార్ - టాస్క్‌ఫోర్స్ ఏసిపి జితెందర్ రెడ్డి



వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 11: మామునూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫోర్త్ బెటాలియన్ రెండవ గేటు ముందు తనిఖీల్లో బాగంగా టాస్క్‌ఫోర్స్ మామునూర్ పోలీసులు సంయుక్తంగా అక్రమంగా తరలిస్తున్న 86.52 కిలోల గంజాయిని ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి ఏసిపి ఎ.నరేష్ కుమార్ వివరాలు వెల్లడిస్తూ బుధవారం మందస్తు సమాచారం మేరకు మామునూర్ ఇన్స్‌పెక్టర్ వి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు కలిసి వాహనాల తనిఖీల్లో బాగంగా అక్రమంగా తరలిస్తున్న గంజాయితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు చెందిన షేక్ జిలాని, అడ్డూరి వెంకటేష్, ఖమ్మం జిల్లాకు చెందిన ఎండి అఫ్రోజ్‌లను వీరితో పాటు ఒక కారును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిక గంజాయి ఎక్కడినుండి సరఫరా అవుతుందో అనే కోనంలో విచారణ చేపడుతున్నామని నిందుతులను ఖచితంగా అరెస్ట్ చేస్తామని అన్నారు. గంజాయి, తంబాకు గుట్కా ఇతర ప్రభుత్వ నిషేదిత మత్తు పదార్థాలను అక్రమంగా ఎక్కడ రవాణా లేదా నిల్వలు ఉన్నా స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు రాజేష్ రెడ్డి, కృష్ణవేణి, ఇతర సిబ్బంది టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి గంగులను పరామర్శించిన ఒసి జెఏసి నాయకులు



కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 11: రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి దివంగత గంగుల మల్లయ్య పటేల్ ఇటీవల మృతి చెందగా బుధవారం కరీంనగర్‌లో ఓసి జెఏసి సామాజిక సంఘాల ఐకాస నాయకులు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించి అనంతరం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ పరామర్శలో నాయకులు పెండ్యాల కేశవ రెడ్డి, చెన్నమనేని పురుషోత్తమ రావు, చందుపట్ల నర్సింహ్మా రెడ్డి, జున్నూతుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : డిప్యూటి డిఎంఎచ్ఓ

నెల్లికుదురు, జనవరి 11, ప్రభాతవార్త: ఈ నెల 18నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న 2వ విడుత కంటి వెలుగు కార్యక్రమానికి సమాయత్తమై విజయవంతం చేయాలని తొర్రూరు డిప్యూటి డిఎంఅండ్ఎచ్ఓ డాక్టర్ మురళీధర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పిఎచ్‌సీలో ఆస్పత్రి డాక్టర్ అన్వేష్‌తో కలిసి సిబ్బందితో ప్రత్యేక టాస్కుఫోర్స్ అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలందించేందుకు కంటివెలుగు కార్యక్రమం రూపొందించబడిన కార్యక్రమం అన్నారు. ప్రభుత్వం ప్రజలకోసం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సెల్ఫుహెల్ఫు గ్రూపులను అందర్నీ బాగస్వాములు చేస్తు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, డాటా ఎంట్రి ఆపరేటర్లకు పలు సూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శారధ, విజయ కుమార్ సిఎచ్ఓ, పారామెడికల్ అధికారి వనాకర్‌రెడ్డి, ఎచ్ఈఓ వెంకటేశ్వర్లు, యాకయ్య, ఎంపిఎచ్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లుట్ల పాఠశాలలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**లింగాలఘణపురం, జనవరి11 ప్రభాతవార్త :**
మండలంలోని నెల్లుట్ల పాఠశాలను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ విద్యార్థులతో మాట్లాడి విద్య, మధ్యాహ్నభోజనం ఏర్పాట్లు, పాఠశాలపరిశుభ్రత, విద్యార్థులకు కల్పించే మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని అందుకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధిని చూసి సర్పంచ్ చిట స్వరూప భూపాల్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, గ్రామస్తులు, కార్యదర్శి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఎంపీపీ ఆర్థికసాయం



**జఫర్‌గడ్, జనవరి11 ప్రభాతవార్త :**
మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామాని కిచెందిన రడపాక ఎల్లయ్య ఇటీవల అనా రోగ్యంతో మరణించడంతో ఎంపీపీ రడపాక సుదర్శన్ మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా తమ్మడపల్లి ఐ గ్రామంలో రడపాక ఎల్లయ్య కుటుంబ సభ్యు లను పరామర్శించి రూ. 2వేలు ఆర్థికసాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు నూతనగంటి రవి గ్రామం విద్యాకమిటీ చైర్మన్ ఆగబోయిన రాజు మాజీ తమ్మడపల్లి ఐ గ్రామం విద్యాకమిటీ చైర్మన్ రడపాక రవి మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కనకయ్య గ్రామం యూత్ అధ్యక్షులు రడపాక సునీల్, ముఖ్యనాయకులు, గ్రామస్థులు, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాంగ్రెస్‌నాయకులు

**రఘునాథపల్లి, జనవరి11 ప్రభాతవార్త :**
భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం రఘునాథపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ నియోజకవర్గం, మండల పరిస్థితులను వివరించారు. నాయకులు అధైర్య పడవద్దని రాబోయే రోజుల్లోకేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ తెలిపినట్లు వారుపేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు కొమురెల్లి, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్‌యాదవ్, ఎంపీటీసీలు రచ్చసోమనాథ్, అల్లిబిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిబడిలోకి చేరిన చిన్నారి

**నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త**



మండలంలోని పిట్టకాయల బోడుతండాకు చెందిన బానోతు చిన్ని, భీమన్న దంపతులు తమకు రెండో సంతానంగా జన్మించిన ఆడపిల్లలను హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ పురుషురాం దంపతులకు అక్రమంగా దద్తత ఇవ్వడం జరిగింది. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం ఎవరు దత్తత తీసుకున్న సీఎఆర్‌ఏ నిబంధనల మేరకు మాత్రమే దత్తత తీసుకోవాలని అలా కాకుండా అక్రమంగా ఎవరు దత్తత తీసుకున్న లేదా ఇచ్చిన ఇద్దరు శిక్షార్హులే అవుతారన్నారు. అయితే పిట్టకాయలబోడుతండాకు చెందిన దంపతులు అక్రమంగా దత్తత ఇచ్చిన విషయం స్థానిక న్యూస్ పేపర్లో రాగా నెక్కొండ పోలీస్టేషన్లో ఎఫ్ఐఆర్‌కు కేసు కూడా నమోదయింది. జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ సమితిపై విషయాన్ని తీసుకొని తెలుసుకోని అక్రమంగా దత్తత తీసుకున్న లక్ష్మీపరుషరాములను హైదరాబాద్ నుండి పిలిపించి హనుమకొండలోని శిశు గృహాల్లో పాపను ఉంచడం జరిగింది. దాదాపు నెల రోజుల నుండి సాగుతున్న ఈ విచారణలో ఎట్టకేలకు పాప అమ్మఒడిలోకి చేరింది. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ సుధ, సభ్యులు డాక్టర్ ఆకుపల్లి మదు, సంపత్, సుజాత,షామేదాబేగం, బండ రామలీల, డీసీపీయూ సోషల్ వర్కర్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి మండల ప్రధాన కార్యదర్శి తొలగింపు

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆదేశాల అనుసారంగా గత కొంతకాలంగా మండల ప్రధాన కార్యదర్శి చల్లా రామచంద్రారెడ్డి తన పదవికి న్యాయం చేయాలేకపోతున్న కారణంగా బిజెపి పార్టీని మండలంలో బలోపేతం చేసే ఉద్దేశంతో ప్రధాన కార్యదర్శి పదవి నుండి తొలగించడమైందన్నారు. అలాగే నూతనంగా కట్కూరి దామోదర్‌రెడ్డిని ఈ రోజు మండల ప్రధాన కార్యదర్శి మండల కమిటీ ఆద్వర్యంలో నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూపతి ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదగోని అనిల్‌శక్తి, కేంద్రం ఇంచార్జి గంగిడి మహేందర్‌రెడ్డి, పోతరాజు, కార్తిక్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరుచేయాలి

**పాలకుర్తి, జనవరి11 ప్రభాతవార్త :**
ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి ఉత్తర్వులు జారీచేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరల పెంపునకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతీ ఆరునెలలకు ఒకసారి డీఎను ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇప్పటివరకు 9.10శాతాన్ని మూడు డీఏలను ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆరునెలలకు ఒకసారి డీఏ ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు డీఏలు ఇవ్వకుండా జాప్యం చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డీఈలను వెంటనే మంజూరు చేసి ఉత్తర్వులు జారీచేయాలని అన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి



**పాలకుర్తి, జనవరి11 ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12నుంచి పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 51జీవోను సవరణ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పనిగంటలు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాస్, రాజు, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వెంకన్న, వెంకట్‌రెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పామునూరులో పూర్తయిన డబుల్‌బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి11 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక బుధవారం పూర్తయ్యింది. ఈసందర్భంగా తహ సీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మొదటి విడత గ్రామసభలో 70మంది ఎంపిక చేసి అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందన్నారు. అదేవిధంగా బుధవారం నిర్వహించిన గ్రామసభలో 55మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అసలు మంజూరైన ఇండ్లు 40మాత్రమేనని అందులో ఎస్సీలకు 21, మైనార్టీలకు మూడు, జనరల్ 16కేటాయించగా ఎంపికైన 55మందిలో లాటరీ పద్ధతి ద్వారా మొత్తం 40మందిని ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోతిరేణుకరాములు, ఎంపీటీసీ ఇనుగాల రజితరాజిరెడ్డి, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వార్డుసభ్యులు, వీఆర్ఏలు, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలో మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సహకారం అందించారు. గ్రామంలో గెట్టు దగాదాల విషయంలో ఇటీవలే జంగిలి పెద్ద రాజు, దారుణంగా హతమైన విషయం తెలిసిందే. ఈ మేరకు టీపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్‌ల ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమవంతు సమకారంగా రూపాయలు పదివేలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, బక్కి అశోక్, గ్రామ పార్టీ అద్యక్షులు చిందం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

## బకీటెడు నీళ్లు ఇవ్వని భగీరథ !

### వేల కోట్లు వృదా!

పరకాల- ప్రభాతవార్త

ఇంటింటికి నల్లా నీరు అంటూ చేపట్టిన పతకమది. వేల కోట్ల రూపాయలతో చేసిన భగీరథ పథకం బకెట్ నీల్లు ఇవ్వని దుస్థితిని కల్పించిందని పలువురు ఆరోపిస్తున్నారు. పరకాల పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాలలో నెల రోజులుగా తాగునీటి సరఫరా



జరుగడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా పరకాలతో పాటు మరో ఆరు మండలాల్లోని గ్రామాలలో సైతం నీటి సరఫరా జరగడం లేదని, బిజెపి రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ తెలిపారు. తాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టు వద్దనే నీటిని పంపింగ్ చేయడం లేదని ఆరోపించారు. ఈ పథకంలో వేల కోట్ల ప్రజనాధనం వృదా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా పరకాల ప్రాంతంలోని పలు వీధులకు నీటిని విడుదల చేస్తున్నామని చెబుతున్న పాలక మండలి ఆ పథకం ద్వారా బకీటెడు నీళ్లు కూడా అందడం లేదని ఆరోపిస్తున్నారు.

## హామీలకే పరిమితమైన 57 ఏండ్ల పింఛన్

### ఏడాదిగా గతిలేని ఆసరా!

పరకాల- ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ల కోసం వయోపరిమితిని 57 ఏళ్లకు తగ్గించింది. దాంతో చాలా మంది నిరుద్యోగులు వయస్సు నిండిన వారంతా దరఖాస్తు చేసుకున్నారు. పరకాల ప్రాంతం నుంచి నిర్ధిష్ట వారంతా దరఖాస్తు చేస్తున్నారు. పరకాల ప్రాంతం నుంచి నిర్దిష్ట వయస్సు వచ్చిన వారంతా ఏడాది క్రితం దరఖాస్తులు సమర్పించుకున్నారు. ఇటీవల పంపిణి ఆసరా పింఛన్లలో కేవలం 40 మందికే కార్డులు అందించారు. మిగతా వారికి అతి గతి లేకుండా పోయింది. కార్యాలయం చుట్టూ తిరిగే వారు ఎందరో ఉన్నారు. వారందరికీ కార్యాలయాధీ కారులు చెప్పే మాట ఒకటే రెండో జాబితాలో వస్తాయనడం. అధికారుల సైతం రాజకీయ నేతుల హామీల జాబితాలో చేరిపోయారని పలువురు బాధితులు విమర్శిస్తున్నారు. ఆసరా పింఛన్ మంజూరుకి కూడా అధికార పార్టీ వర్గీయులు కావాలనేది త్వరగా కనిపిస్తోంది. పింఛన్ మంజూరులో వారికి ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలే 57 సంవత్సరాలు నిండడంతో ఉద్యోగ అర్హతకు అనర్హులయ్యారు. ఆ కాలంలో డిగ్రీపై చదవులు చదివిన వారంతా నిరుద్యోగులుగా ఉంటున్నారు. చాలా మంది ఏదో ఒక కూలి పని చేసుకుంటూ బతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగిస్తున్నారు. పని దొరికితే తిండి లేదా పస్తులు అన్న చందంగా రోజులు వెళ్లదీస్తున్నారు. నిరుద్యోగార్తులుగా దుర్భర జీవనం గడపాల్సిన నిరుద్యోగం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా 57 ఏళ్ల నిండిన వారికి ఆసరా పింఛన్ అందిస్తే కనీసం తినడానికి తిండి అయినా వస్తుందని ఆశతో నిరీక్షిస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న 57 ఏళ్ల నిండిన వారందరికి సామాజిక వర్గాలు పార్టీల కతీతంగా అర్హులందరికి అందించి ఆదుకోవాలని ఆశతో కోరుతున్నారు.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, జనవరి 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రలో ప్రభుత్వ ఉద్యోగులకు పెన్సన్ దారులకు ఇవప్పటి వరకు జీతాలు పెన్షన్లు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి విమర్శించారు. సీఎం కేసిఆర్ మాటలలు చూస్తే కోటలు దాటుతాయని, ఇడుపు చూస్తే గడప కూడా దాటదన్న చందాన్ని తలపిస్తుందన్నారు. దేశం మొత్తం తన వైపు చూస్తుందని పదే పదే గొంతు చించుకుంటున్న సీఎం కేసిఆర్ ఏమి ఉద్ధరిస్తారో, ఏమి సాధిస్తారో తెలియదు గానీ, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీకు జీతాలు పెన్షన్ దారులకు పెన్షన్ ఖచ్చితంగా ఇచ్చేరని ఇప్పుడు సీఎం కేసిఆర్ చేస్తున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు. జనవరి 10 తేది వచ్చినా నేటికి ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉండి నువ్వు దేశాన్ని ఏం ఉద్దరిస్తామని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితిపై సీఎం కేసిఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు ఇవ్వాలి ఉందని కానీ వాటిని కూడా పెండింగ్లో పెట్టిన ఘన బహుషా భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం సీఎం కేసిఆర్ ఒక్కరికే దక్కుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదని అసహనం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్తే దమ్ము, దైర్యం సీఎం కేసిఆర్‌కు ఉందా అని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ పాలనలో మిగులు రాష్ట్రంలో ఉన్న తెలంగాణ నేడు అప్పుల రాష్ట్రంగా మార్చారని రాష్ట్ర వనరులను కేసిఆర్ కుటుంబం అందించినంత దోచుకున్నారని కేసిఆర్ అవినీతి మోసపూరిత విధానాలు అప్రజాస్వామిక పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని తెలిపారు. తెలంగాణ ప్రజలు బిజెపి పాలను కోరుకుంటున్నారని అది గ్రహించిన కేసిఆర్, టిఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి బిజెపి బీఆర్‌లో ప్రజలలో గందరగోళం సృష్టించి తిరిగి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నారన్నారన్నారు. ఇప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బూత్ కమిటీ సభ్యుల్లో అవగాహన కల్పించామన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బిక్షపతి పిలుపునిచ్చారు.

## పేదలకు భూములను పంచాలి

పరకాల, జనవరి 11, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని యంసిపిఐ(యు) నేతతలు డిమాండ్ చేశారు. బుదవారం యంసిపిఐ(యు) పరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పరకాల తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కూడాగూడు గుడ్డకు కొదవ ఉండదని రాష్ట్రం ప్రజానీకం ఆశపడ్డారన్నారు. ప్రజల ఆశలు నెరవేరకపోగా, కనీసం అవసరాలయినా కూడు, గూడ గుడ్డకు సైతం ఇబ్బందులు



పడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలందరికీ ఆవస స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామి ఇవ్వటం జరిగిందన్నారు. కాని ఎనిమిది సంవత్సరాల పాలనలో ఆవాస స్థలాలు లేక ఇబ్బందులు ఎదురొనంకటున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. బూమిలేని నిరుపేదలకు గుర్తించి యంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి ఎర్రజెండాలు పాతినా భూమిని పేద ప్రజలకు పంచాలని అన్నారు. యంసిపిఐ(యు) పార్టీ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా భూ పోరాటంలో అనేక మంది పేదలు భూమి కోసం పోరాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తంకళ్లపల్లి బాబురావు, మహిశర్మ రవీందర్, బుర్ర కుమారస్వామి, చిరంజీవి, రజిని, కోడెల ఎల్లేశం, మైసమ్మ, రవి, రజిత, స్వరూప, కవిత, కొమురక్క తదితరులు పాల్గొన్నారు.

## భోనమెత్తిన కౌండిన్య జనాలు

### హోరెత్తిన పరకాల

పరకాల, జనవరి 11, ప్రభాతవార్త



పరకాల కౌండిన్య వర్గాలు భోనమెత్తి పట్టణంలో హోరెత్తించారు. రేణుకా ఎల్లమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలో గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు పండుగను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కొత్త కుండలో నైవేధ్యం తయారు చేసి సమర్పించారు. పట్టణ పురవీధుల గుండా మహిళలు తలపై భోనాలను పెట్టుకొని పురవీధుల్లో తలపై భోనాలను పెట్టుకొని పురవీధుల్లో డప్పు చప్పుళ్ల మధ్య శివ సత్తుల నృత్యాలు, చేస్తూ ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తమ కుటుంబాలకు క్షేమంగా ఉండాలని, వర్షాలు విస్తారంగా కురియాలని కోరుతూ చల్లంగ దీవించమ్మ అంటూ ఎల్లమ్మ తల్లిని వేడుకుంటూ బోనాలు రేణుక ఎల్లమ్మ తల్లి గుడివద్దకు మంగళవారం రాత్రి భక్తి శ్రద్దలతో బయటు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షుడు బండి సదానందం, మున్సిపల్ కౌన్సిలర్ మార్క ఉమాదేవి, రగుపతిగౌడ్, మేరుగు శ్రీశైలం, మోడం రామన్న, దేవిని లింగమూర్తి, కుల పెద్దలు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మైలారంలో చైల్డ్‌బేస్‌లైన్ కార్యక్రమం

రాయపర్తి, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామంలో చైల్డ్‌బేస్‌లైన్ కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 నుండి 18 సంవత్సరాల పిల్లలకు, విలేజ్‌స్టేట్ హోల్డర్లకు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, డ్రాప్ అవుట్ ఎల్లోఫ్మెంట్, నెగ్లేట్, సెక్సువల్ అభ్యూస్, ప్రత్యేక అవసరాలు గల పిల్లల పోషక ఆహార లోపం గురించి బైస్‌లైన్ సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల కోసం ఉన్నటువంటి వ్యస్థలు వారి పనితీరు ఎలా చేస్తున్నాయని వారి గురించి అవగాహన కల్పిస్తూ వివరణ తీసుకోవండం జరిగింది. వారు చెప్పినటువంటి విషయాలను చాట్టలో పొందుపరిచి వాటిని నమోదు చేసుకోవడం జరిగిందని చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ మమత వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సుమతియాదవ్‌రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, చైల్డ్‌లైన్, జిల్లా సభ్యుడు రమేష్, పంచాయతీ కార్యదర్శి పెంచాల విజయేందర్, కారోబార్, ఉప్పలయ్య, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం హుండి లెక్కింపు

పరకాల, జనవరి 11, ప్రభాతవార్త

పరకాల పట్టణంలో ప్రసిద్ద క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అద్యక్షతన ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో కుంకుమేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి, వంశాను గత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే.వెంకటయ్య ఆధ్వర్యంలో స్వామివారి హుండి లెక్కింపు చేపట్టారు. ముండి లెక్కింపు కార్యక్రమంలో నిత్య సేవకు భక్తులు స్వామివారి సేవలో పాల్గొని హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు స్వామివారి ముండీ ఆదాయ వివరాలను తెలిపారు. హుండీలో 1,32,250 రూపాయల నగదు, 11942 రూపాయల నాణెములు మొత్తం 1,44197 రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఏకు రగుపతి, కందుకూడి శ్రీధర్, రావలకొలను ప్రసాద్, భక్తులు, గందె శిరీష, నాగబండి జమునారాణి, గోరంట్ల శకుంతల దేవరజిత, తోడుపునూరు సునీత, తణుకు మరిత, యాంసాని, విజయలక్ష్మి, ఇరుకుంట్ల రేణుక, ఎల్లంకి శోభారాణి, రామిని రమ్య, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

## క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణి చేసిన రావు పద్మ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: క్రీడలు శారీరక దేహ దారుఢ్యంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. క్రీడాకారులకు బిజెపి హనుమకొండ టీషర్ట్స్ పంపిణి చేశారు. బుదవారం హన్మకొండ హంటర్ రోడ్డులోని బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీగురుతేజ్ బహదూర్ స్పోర్ట్స్ క్లబ్‌కి చెందిన 15 మంది క్రికెట్ క్రీడాకారులకు బుదవారం కెప్టెన్ నవజ్యోతి బెడి, వైస్ కేప్టెన్ గోవింద్‌సింగ్ ఆధ్వర్యంలో శ్రీమతి రావుపద్మ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించాలని తద్వారా జిల్లాకి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ రోజు ప్రధాని నరేంద్ర మోడి ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రింది స్థాయి నుండి క్రీడాకారులకు వెలికి



తీస్తున్నారన్నారు. అని ఈ రోజు క్రీడల పట్ల ఆదరణ పెరిగిందని సరైన ప్రోత్సాహం ఇస్తే అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చింతల రఘుపతి, క్రీడాకారులు ప్రదీప్‌సింగ్, హర్మిం దర్, సింగ్, ఆదేష్ సింగ్, జస్విం దసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని రక్షించుకోవాలి



శాయంపేట, జనవరి 11 ప్రభాతవార్త : పెద్దకొడెపాక రెవెన్యూ పరిధిలోని 633, 632సర్వేనంబర్లను ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుంచి పరిరక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం సీపీ ఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దకొడెపాక రెవెన్యూ పరిధిలోనిప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పరకాల, హన్మకొండ నేషనల్ హైవే ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి కోట్ల రూపాయల విలువ చేస్తుందని ఉద్దేశంతో కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణం రెవెన్యూ అధికారులు స్పందించి హద్దులు నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాకుండా ఇట్టి భూమిలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించినట్లయితే సీపీఎం ఆధ్వర్యంలో పేదలు స్వాధీనం చేసుకుని ఇండ్లు నిర్మించుకుంటారని తెలియ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్లచక్రపాణి, జిల్లానాయకులు దొగ్గెల తిరుపతి, మండల నాయకులు మంద సురేష్, కోకిల చంద్రమౌళి, మంద నరేష్, చిలుకల కొమురయ్య, మాదాసు తిరుపతి, చిలువేరు శ్రీనివాస్, గువ్వరేణుక పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై ఆరె కులస్తులు ఐక్యతతో ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

సమస్యల సాధనకై చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ఆరె కులస్తులు ఐక్యతతో పోరాడాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని బాలసముద్రంలోని ఆరె సంఘం భవనంలో ఆరె కుల ఐక్యత కోసం ఆరె సంక్షేమం సంఘం హనుమకొండ జిల్లా కమిటి రూపొందించిన క్యాలెండర్‌ను, జిల్లా అధ్యక్షులు హింగ్లె శివాజీ, అధ్యక్షతన రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, ఆరె సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ, సంఘం రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకుల చేతుల మీదుగా అట్టహాసంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆరె కుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. చత్రపతి శివాజి స్ఫూర్తితో ఆరె కుల ఐక్యతకు మూలం అన్నారు. ఈ కార్యక్ర



మంలో రాష్ట్ర నాయకులు భలేరావు, మనోహర్, జెండా రాజేష్, చల్లన్న, కృష్ణాజిరావు, మారుజోడు నరసింహారావు, కోలె దామోదర్, దూమల సుధాకర్ పాల్గొన్నారు.

# ఐలోని జాతరలో ఉచిత హోమియో వైద్యశిబిరం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఐలవోని మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఈ నెల 14, 15, 16వ తేదిలలో ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ తెలిపారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో ముఖ్యంగా కీళ్ల నొప్పులు, దగ్గు, జలుబు, ఎలర్జీ సమస్యలు మెడ, నొప్పి నడుము నొప్పి, లాంటి ప్రధాన వ్యాధులు తదితర సమస్యలపై వైద్యం చేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా మందులు అందజేయునున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరి డాక్టర్ బాసాని శ్రీకాంత్, ట్రెజరర్ డాక్టర్ వివిరెడ్డి, డాక్టర్ పి. కమల, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.




## ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందంపై దాడిని ఖండించిన వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :

కేయూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంపై విద్యార్థుల దాడిని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడాలోని కేయూ డిగ్రీ కాలేజీలో జరుగుతున్న డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షల స్క్వాడ్ బృందం డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ ప్రేమచంద్, డాక్టర్ ఆతిఖ్‌బేగంలపై విద్యార్థులు దాడిచేశారు. కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను పట్టుకుని డిబార్‌చేసి స్క్వాడ్ తిరుగు ప్రయాణంలో ఆ విద్యార్థులు దారిలో చెట్టుచాటున దాక్కొని ఒక్కసారిగా రాళ్లతో దాడిచేసి కారుకూడా డ్యామేజ్ చేసినట్లు డిగ్రీ సెమిస్టర్ పరీక్షల స్క్వాడ్ బృందం తెలిపారు. ఈవిషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో కూడా ఈవిషయంపై ఫిర్యాదు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్యజె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ర్త్రాషంలో బీసీల కుల గణన చేపట్టాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



బీహార్ రాష్ట్రంలో ప్రత్యేకంగా కుల గణన చేపట్టిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా కుల గణన చేపట్టి ఇతర వెనుకబడిన కులాల జనాభ లేక్కలు తెల్చాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ జనాభ సేకరణలో ఓబీసీల లెక్కలు సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం విముఖత ప్రదర్శిస్తున్న నేపథ్యంలో బీహార్ ప్రభుత్వంఉ కేంద్రంతో సంబంధం లేకుండా ఓబీసీ జనాభ లెక్కల సేకరణకు సిద్దపడిన విధంగానే తెలంగాణ ప్రభుత్వం కూడా ఓబీసీ జనాభ లెక్కలు సేకరించాలని అభిప్రాయపడ్డారు.

## న్యాక్ గుర్తింపుకు అంబేద్కర్ వర్శిటీ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :

బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023 ఫిబ్రవరి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్(నాక్) గుర్తింపుకు వెళ్లుతున్న దృష్ట్యా విశ్వవిద్యాలయం డిగ్రీ పీజీ విద్యార్థులకు నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ వారు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థుల అభిప్రాయాలను సేకరించడానికి ప్రతీ విద్యార్థికి మెయిల్ ఐడీని పంపిస్తారని విద్యార్థులు మెయిల్ ఐడీనీ ఓపెన్‌చేసి అడిగిన సమాచారాన్ని పాజిటీవ్‌గా ఆన్‌లైన్‌లో పొందుపరిచి పంపించాలని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వరంగల్‌ప్రాంతీయ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ వర్శిటీలో విద్యార్థులకు విద్యాబోధన, పుస్తకాల పంపిణీ, పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా విద్యార్థుల అభిప్రాయాలను సేకరిస్తారని అంబేద్కర్ వర్శిటీ డిగ్రీ, పీజీ విద్యార్థులు తప్పకుండా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆయన సూచించారు.

## శబరిమలకు బయలుదేరిన స్వాములు

శాయంపేట, జనవరి 11 ప్రభాతవార్త :

మండలం, మండలకేంద్రంలోని కందగట్ల రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 41దినములు మండలదీక్ష ముగించుకున్న అయ్యప్పస్వాములు ప్రీతి ప్రధానమైన నేయాభిషేక ఇరుముడిగా మలుచుకుని శబరిమలకు బయలుదేరారు. పరకాల చెందిన అయ్యప్ప సన్నిధానం గురుస్వామి బాపూరావు గురుస్వామి, దేశపతి మండలంలోని అయ్యప్ప స్వాములకు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఇరుమడి కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమారస్వామి కుమార్, భాషని మల్లికార్జున్, మోత్కూరు శివ, మురళి బాలకృష్ణ, రవీంద్రాచారి, సాయిచరణ్ మొదలగు స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరారు.

# దళితబంధులో దగాపడ్డ తమ్ముడు

**●ఎమ్మెల్యే వివక్షతపై బగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు ●అర్ధనగ్న ప్రదర్శనలతో నిరసన**





నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అమలు చేయడంలో నర్సంపేటలోని నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ వివక్షత ప్రదర్శించడం తగదని నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ పేర్కొన్నారు. నేడు నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలపెట్టిన అర్ధనగ్న పాదయాత్రలో చలో కలెక్టరేట్ కార్యక్రమం దళితబంధు మంజూరు చేయండి, అర్హుడనే కాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనే నినాదంతో ప్రారంభమైన ఈ పాదయాత్రకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయాలకు అతీతంగా మేధావులు, యువకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులునాయక్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఐక్యతను దెబ్బతీస్తూ ఎస్సీ కార్పొరేషన్‌కు పూర్తిగా నీరుగారుస్తూ కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఎన్నికల జిమ్మిక్కుగా దళితబంధు పథకం ప్రవేశపెట్టిందని, నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి దళిత అభివృద్ధి పట్ల చిత్తశుద్ది ఉంటే అర్హులైన దళితులందరికి దళిత బంధు పథకం అమలు చేసేదని, కేవలం ఎన్నికల ముందు డప్పు వాయిస్తూ తర్వాత దళితులకు నాటి వాటలే చూపిన్తుందని దుయ్యబట్టారు. టీఆర్‌వీఎస్ పేరుతో నర్సంపేట గడ్డమీద విద్యార్థి సంఘానికి బీజంవేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విద్యార్థులను ఏకం చేసి కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలతో ఐక్య పోరాటాలకు శ్రీకారం చేపట్టి దళితుడు దండెం రతన్‌కుమార్‌కు దళితబంధు మంజూరు కాకపోవడంతో ఎమ్మెల్యే నీతిమాలిని రాజకీయాలకు నిదర్శనమని, రతన్‌కుమార్, పలుమార్లు అధికారుల వద్ద దళితబంధు కోసం అర్జీలు పెట్టుకున్న అర్హుడైన కేవలం కాంగ్రెస్ కార్యకర్త అనే తన వినతిపత్రం చెత్తబుట్టలోకి పోయిందని, అందుకు ఉద్యమ స్పూర్తితో తనను తాను అర్ధనగ్నంగా ప్రదర్శిస్తూ నర్సంపేట నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్రతో బయలుదేరి తన విజ్ఞప్తిని కలెక్టర్‌కు వినిపించడానికి నర్సంపేట నుండి కలెక్టర్ వరకు పాదయాత్రలో బయలుదేరి తన విజ్ఞప్తి కలెక్టర్‌కు వినిపించడానికి నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తీరు ప్రజలకు తేట తెల్లం చేయడానికి పోతున్నాడని ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యేకు కనువిప్పు కలగాలని అర్హుడైన రతన్‌కు దళితబంధు మంజూరు చేయాలని లేదంటే తెలంగాణ విద్యార్థి అమరుల ఆత్మఘోష తగులుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వివక్షతను వీడి రాజకీయాలకతీతంగా దళితబంధు పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ గాజుల రమేష్, నాడెం నగేష్ మహిళా బ్లాక్ ప్రెసిడెంట్ ఆడెపు రమాదేవి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల వెంకన్న, ఓబీసీ టౌన్ సెక్రటరి ఓర్సు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసి రవి, గొర్రె నవీన్, వేల్పుల కృష్ణ, బాబా మోటం, రవి, ఎండి వాజిద్, కటారి ఉత్తమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మహిళ నాయకులు యువ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.




## భీం భూమికి జై సినిమా పోస్టర్ విడుదల



నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త
నూతన నటీనటులతో చదువు విలువ, అందరికి సమానత్వం, మరియు ఇప్పటికే మారని ఆధిపత్య ధోరణి తదితర సామాజిక అంశాలను నూతన కోణంలో చూపించే జాశ్నవి మూవిమేకర్స్ బ్యానర్‌లో నిర్మాణం జరిగే భీం భూమికి జై సినిమా పోస్టర్ ఆవిష్కరణ అనిల్ కూర్మాచలం తెలంగాణ సినిమా డెవలప్మెంట్ చైర్మన్, వి.సముద్ర సీనియర్ సినీ ధర్శకుల గార్ల చేతుల మీదుగా రవీంద్రభారతి హైదరాబాద్‌లో ఆవిష్కరించడం జరిగింది. ఆ విష్కరణ అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనిల్ కూర్మాచలం, వి.సముద్రలు మాట్లాడుతూ మంచి కథ, చేయగలిగే దమ్ము, క్రియేటివిటి ఉన్న ఎవరైనా చిన్న సినిమా పెద్దసినిమా అనే తేడలేకుండా నిలదొక్కుకోవచ్చన్నారు. ఇందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణకు ముందు ఈ చిత్రదర్శకులు వినిపించిన కథ ఆధారంగ ఇది పెద్ద హిట్ అవుతుందని చిత్ర యూనిట్‌కు అడ్వాన్స్ కంగ్రాచ్యూలేషన్స్ తెలిపారు. అనంతరం ఈ చిత్రదర్శకులు సందీప్ కంజర్ల మాట్లాడుతూ నిజ-జీవితంలో సామాన్యులు నాటి నుంచి నేటి వరకు ఇంకా అనుభవిస్తున్న వివక్షత, నిరక్షరాస్యత పేదరికం వంటి అంశాలను తెరెకెక్కించాలనే సంకల్పంతో ఈ సినిమా చేయడం జరుగుతుంది అని వాస్తవాలకు దగ్గరగ ఉండే ఈ మూవి ప్రతి ఒక్కరు చూడగలిగేల ఉంటుందని ఈ చిత్రంలోని పాత్రలు మన ఇంటి పరిసర ప్రాంతాల వారిని చూసినట్లుగా ఇది మన కథ అను కునేల ఉంటుందని సమస్యలనే కాకుండా పరిష్కార మార్గాల మూలలను చూపించే ప్రయత్నం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిలాల్, మ్యూజిక్ డైరెక్టర్ మహిదన్, ఎంఎం కే.వీ.కృష్ణారెడ్డి, నటులు ఎస్ఎస్ రాజు, శర్మ, సుధాకర్, పవన్, రాకేష్, విష్ణు తదితర చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి



చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త
క్రీడాకారులు, విద్యార్థులు పాఠశాల కళాశాల స్థాయి నుండే పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. బీఆర్ఎస్ మండల యువ నాయకుడు దాత కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో మూడు రోజుల పాటు కొనసాగిన మండల స్థాయి క్రీడాపోటీలు బుదవారం ఘనంగా ముగిసాయి. ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారన్నారు. అలాంటి వారిని ఎల్లప్పుడు ప్రోత్సహించాలన్నారు. యువ నాయకుడు కంది కృష్ణచైతన్య ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలే కాకుండా గతంలో సైతం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈ క్రీడాలు యువకులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతాయన్నారు. చదువులతో పాటు క్రీడల్లో ఆసక్తిని పెంచుకోవాలన్నారు.

**విజేతలకు బహుమతుల పంపిణి....**

కాగా కబడ్డీ పోటీల్లో ఉప్పరపల్లి టీమ్ ప్రథమ, పుల్లయ్యబోడుతండా, ద్వితీయ, వాలీబాల్‌లో గుడ్‌షఫార్డ్ పాఠశాల ప్రథమ, ఇదే పాఠశాల ద్వితీయ, షెటిల్ విభాగంలో లింగగిరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ప్రథమ, తిమ్మరాయినిపహాడ్‌కు చెందిన రవి ద్వితీయ స్థానంలో నిలిచారు. వారందరికి కృష్ణచైతన్య సమకారంతో జడ్పిఫ్లోర్‌లీడర్ నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, జడ్పికోఆప్షన్ ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, దాత కంది కృష్ణ చైతన్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల కోఆప్షన్ ఎ.ఎ గఫర్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, గ్రామ పార్టీ అద్యక్షులు కందకట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామిజాతర పోస్టర్లు ఆవిష్కరణ



చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త
మండలంలోని లింగగిరి గ్రామంలో జరుగబోయే శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి జాతర వాల్‌పోస్టర్లను బుదవారం ఆవిష్కరించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో జాతర ఈనెల 14, 15, 16వ తేదిల్లో జరుగనుంది. ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను స్థానిక ఆలయం వద్ద ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసిపి ఆర్డీవో నెక్కొండ సీఐ చెన్నారావుపేట తహసీల్దార్ ఎస్ఐ, ఎంపిడివో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రాలను వారికి అందించారు. ఈ జాతర విజయవంతానికి అందరు సహకరించాలని వారు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూరుగు రాజశేఖర్, వార్డు సభ్యుడు పరకాల రాజన్న, మాజీ సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, కీసరి పెద్ద రాజు, మెడబోయిన కుమారస్వామి, సాదబోయిన బిక్షపతి, అనుముల శ్రీను తదితరులు ఉన్నారు.

# తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త
నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల గ్రామంలో తాటిచెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ పొలిట్ బ్యూరో సబ్యులు అనంతుల రమేష్‌గౌడ్, డిమాండ్ చేశారు. నల్లబెల్లి మండల కేంద్రంలో మోకు దెబ్బ డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజకుమార్‌గౌడ్ సమక్షంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూస్వాములు, రోడ్ల వెడల్పు పేరుతో కాంట్రాక్టర్లు తాటి, ఈత చెట్లను విచాక్షణ రహితంగా నరికి వేస్తున్నారని ఆరోపించారు. తాటి, ఇత చెట్లను నరికి వేయడంతో గీత కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారని రమేష్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దుగ్గొండి మండలంలో ముద్దునూరు, వెంకటాపురం, మహ్మదాపురం, చెన్నారావుపేట, మండలం ముగ్ధుంఉరం, నర్సంపేట మండలం లక్నెపల్లిలో హన్మకొండ జిల్లా ఐలోని గ్రామం, కమాలాపురం మండలంలో నేడు ముచ్చింపుల గ్రామంలో 30 తాటిచెట్లను నరికి వేయడం దారుణమన్నారు. స్వచ్ఛమైన ప్రకృతి పరమైన నీరాను వేదమృతం అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే బ్రాహ్మణ సంఘాలు ఆందోళనలు చేయడం సరికాదన్నారు. కల్లు గీత వృత్తి రక్షణకై గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలని రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీరాం, గొడిశాల రవి, రాపపర్తి రవికుమార్, తోటకూరి సుమన్, సాంబయ్య, సంతోష్, వీరయ్య, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపుల్లో ఆధార్ ను అప్ డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార్ ను అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపులో జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య తన ఆధార్ ను అప్ డేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునే వారు ఆధార్ అప్ డేట్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధృవపత్రాలు పొందెందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డు తీసుకునేందుకు రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు. ఆధార్ ఆధారంగ కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ కార్డు వివరాలు పునరుద్ధరించాలని తెలిపారు. ఆధార్ అప్ డేట్ కు సంబంధించిన సమాచారం వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1947 కు సంప్రదించవచ్చునని ఆయన పేర్కొన్నారు. జిల్లా లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని



యుఐడిఏఐ నిబంధనల ప్రకారం మాత్రమే రుసుమ తీసుకుంటే ఆధార్ సెంటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఎక్కువ రుసుము తీసుకుంటే ఆధార్ సెంటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవెందర్‌కి సూచించారు. ఆధార్ అప్ డేట్ పట్ల అవగాహన కల్పించాలని గ్రామ పంచాయతీలలో టాం టాం వేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవెందర్, మీ సేవ మేనేజర్ విజయ్, ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం పీఆర్టీయుటిఎస్ తోనే సాధ్యం



**డీఏలు, పీఆర్సీ ఏరియర్స్ త్వరగా ఇవ్వాలి**

**రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు మానేశ్వర్ రావు**

**తాడ్వాయి, జనవరి 11, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలు ఒక్క పీఆర్టీయుటిఎస్ తోనే సాధ్యమని ఆ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు అన్నారు. పీఆర్టీయుటిఎస్ తాడ్వాయి మండల సర్వసభ్య సమావేశం కె. నారాయణ రావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మానేశ్వర్ రావుతో పాటు జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి లు హైజరై మాట్లాడారు. జీ.ఓ నెంబర్ 317 ప్రకారం బదిలీపై వచ్చిన వారికి సొంత జిల్లాకు బదిలీపై వెళ్లే విధంగా సంఘం కృషిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల డీఏలు (4) మరియు పీఆర్సీ ఏరియర్స్ త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో స్వీపర్, అటెండర్, లైబ్రేరియన్, నైట్ వాచ్ మెన్ పోస్టులను సాంక్షన్ ఫైలును పాఠశాల హెచ్.ఎం పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కె. నారాయణ రావు, నూతనంగా ఎన్నుకోబడిన మండల ప్రధానకార్యదర్శి తాటి దేవి వరప్రసాద్, నాయకులు జి. బాబు రావు, నర్సింహులు, కీర్తిమంత రావు, ఏ. లక్ష్మయ్య, రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**సర్పంచ్ గట్టు కుమార స్వామి**

**వెంకటాపూర్, జనవరి 11, ప్రభాతవార్త :**
క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని సర్పంచ్ గట్టు కుమార స్వామి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో చి ర్ర రమేష్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చిర్ర సిద్దార్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, చిన్నతనం నుండే క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన గణపురం క్రీడాకారులు శివ, తరుణ్ లకు రూ. 10 వేల నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన పస్రా గ్రామానికి చెందిన భాను, సంతోష్‌లకు రూ. 5 వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బానోతు భాస్కర్, పత్రి లక్ష్మీ దశరథం, గ్రామస్తులు కారుపోతుల యాదగిరి, బైరి సంతోష్, పాలెపు ప్రవీణ్, గోస్కుల వినయ్, ముక్కెర తిరుపతి, గుండ్ల సుమన్, బీరెల్లి సంతోష్, అంబాల రజనీకాంత్,



బీరెల్లి అరవింద్, గైని లక్ష్మణ్, గట్టు రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

**నేటి నుంచి లక్ష్మీదేవిపేటలో కబడ్డీ క్రీడలు...**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీదేవిపేట గ్రామంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ఈ నెల 12 నుండిలి 14 వ తేదీల వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు సన్ రైజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చిర్ర హరీష్ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

# శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**ములుగు టౌన్, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన నూనె సారక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్, గుండెమీది వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సారక్క కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం, 1500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సారక్క కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పరిస్థితిని చూసి సహాయ సహాకారాలు అందించిన శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశె నాగరమేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ములుగు వార్త

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య**

**వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య**



**వెంకటాపూర్, జనవరి 11, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం సమావేశం హాలులో బుధవారం కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ మంజుల, వైద్యాధికారులు డా. శ్రీకాంత్, డా. రిషిత, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రమేష్, ఎంపీఓ మమతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 30 వరకు కొనసాగనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా బిపి, షుగర్, క్యాన్సర్, హెచ్ఐవి, టిబి వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిని గుర్తించి వారికి ముందుగా వైద్య సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డా. ప్రసాద్, సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, ఆప్తాల్మాజిస్ట్ లు శ్రీనివాస్, సుమ, డిఈఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 లోగా సర్వే నివేదికలు సమర్పించాలి

**- ములుగు జిల్లా విద్యాశాఖాధికారి పాణిని**



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త**
2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన బడిబయట పిల్లలు, దివ్యాంగ పిల్లల సమగ్ర సర్వే చేయాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఫాణిని తెలిపారు. ఈ సర్వేలో సీఆర్పీలు, ఐఈఆర్పీలు పాల్గొని ఈ నెల 18 వరకు పూర్తి చేయాలన్నారు. ఎలిమెంటరీ స్థాయిలో 6నుండి 14 సంవత్సరాల వయసు గల బడి బయట పిల్లలు, దివ్యాంగుల పిల్లలు, సెకండరీ స్థాయిలో 15 నుండి 19 సంవత్సరాల వయసు గల బడిబయల పిల్లలు, దివ్యాంగ పిల్లల వివరాలను సమగ్రంగా సేకరించాలని అన్నారు. ఈ సందర్భంగా క్వాలిటీ కో ఆర్డీనేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సర్వే ద్వారా సేకరించిన పిల్లల సమాచారాన్ని ప్రభంద్ పోర్టల్‌లో నమోదు చేయాలని, తదనంతరం పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సర్వేను స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, ఎంఈఓ పరిశీలన చేయాలన్నారు. ఈ నెల 25 లోగా మండల స్థాయిలో పూర్తి సమాచారం తయారు చేసి ప్రభంద్ పోర్టల్‌లో నమోదు చేసిన అనంతరం నివేదికలను ములుగు డీఈఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

# ప్రత్యేక రాష్ట్రంతో గ్రామాల రూపురేఖలు మారాయి

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం, జనవరి 11, ప్రభాతవార్త**

ప్రత్యేక రాష్ట్రంతో గ్రామాల రూపురేఖలు మారాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల, తీగరాజుపల్లి, సోమ్లాతండా, నర్సానగర్ గ్రామాల్లో ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన నూతన గ్రామపంచాయితీల భవనాలకు బుధవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంఖుస్థాపన చేశారు. గాంధీ నగర్ గ్రామంలో సర్పంచ్ రావిపాటి ఏకాబరం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి అనేది శూన్య దిశగా కనిపించేందని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి దిశగా దూసుకుపోతు, గ్రామాల రూపురేఖలే మారి కొత్త ప్రాంతాల వారీకి గుర్తుపట్టలేని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గాంధీ నగర్ సర్పంచ్ ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా తన స్వంత డబ్బుతో తమ గ్రామాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం హర్షణీయమని ఇలాంటి సర్పంచ్‌లు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతారని కితాబిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు గ్రామాల్లో అందరికీ అందేలా స్థానిక సర్పంచ్‌లు వారికి సంక్షేమ పథకాలు కల్పించాలన్నారు. అనంతరం సంగెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందకట్ల కళావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల పై ఆయా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో మంజూరైన గ్రామ పంచాయితీ భవనాలు, మహిళ భవనాలు, సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని కొత్తగా నిర్మించిన స్మశాన వాటికలకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని విద్యుత్ అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలని ఎలాంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయద్దని అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరిగే సానిటేషన్ పనులపై పర్యవేక్షణ



చేయాలని ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతులు వేసే పంటలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మండలంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రజాప్రతినిధులకు ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ నెల ప్రారంభం కానున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ సమీక్ష సమావేశంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రూ. 250 కోట్లతో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు సమన్వయంతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, ఎంపీపీ కంద కట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.అశోక్, ఇంచార్జ్ ఎంపీడీఓ కొమురయ్య, వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పులుగూరి సాగర్ రెడ్డి, సంగెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కరజుగుత్త రమాగోపాల్, గుగులోతు మంగ్యానాయక్, మాజీ ఎంపీపీ జయరావు, దొనికన మల్లయ్య, చొల్లేటి వీరాచారి, వరంగల్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహాస్వామి, సంగెం ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మహిళా సంఘాలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేశానికి వన్నెతెచ్చేది క్రీడాకారులే



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 11:**

క్రీడల ద్వారా దేశానికి పేరు తేవడంలో క్రీడాకారుల పాత్ర కీలకమైనదని అలాంటి క్రీడాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని క్రీడాకారుల పట్ల మానవత్వాన్ని చాటుకున్న సామాజిక వేత్త ఖిలా వరంగల్ మండల సొసైటీ డైరెక్టర్ నోముల సన్ముఖ రెడ్డి అన్నారు. మామునూర్ క్యాంప్ న్యూజాన్సన్ హాకీ అకాడమి కోచింగ్ విద్యార్థులు హైద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే గ్రౌండ్లో ప్రాక్టీస్‌కి వెల్లడానికి ఆర్థిక స్థోమత లేని క్రీడాకారులకు తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. క్రాడాకారులు లో ఉన్న క్రీడా నైపున్యాన్ని నిరూపించుకోడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటి క్రీడాకారులకు సామాజిక వేత్తలు ప్రముకులు ముందుకు రావాలని అన్నారు. క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించిన షన్ముకకు పలువురు అబినందించారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఎస్సై మందల జీవంత్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జన్ను భరత్, తిమ్మాపూర్ ఆటోయూనియన్ అధోయక్షులు జోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన కలెక్టరేట్

### నేడు ప్రారంభించనున్న సిఎం కెసిఆర్



**మహబూబాబాద్, జనవరి 11, (ప్రభాతవార్త ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కల్కర్టేట్ భవన సముదాయం ప్రారంభోత్స వానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాష్ట్ర ముఖ్యమ ంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ఈనెల 12న నూతన భవన సముదాయాన్ని ప్రారంభించనున్నారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత ్యవతిరాథోడ్ పర్యవేక్షణలో సిఎం కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో భవన సముదాయాన్ని అలంకరించగా పట్టణానికి ఈ భవన సముదాయం ప్రతే ్యక ఆకర్షణగా నిలిచింది. రెండు మాసాలుగా వాయిదా పడుతూ వస్తున్న కల్కర్టేట్ భవనసముదాయ ప్రారంభ కార ్యక్రమం ఎట్టకేలకు ఖరారైంది. ఇంతకాలంగా సిఎం రాక కొరకు ఎదురు చూస్తున్న జిల్లా వాసులకు ఊరట కలిగిస్తూ మూడు రోజుల క్రితమే సిఎం కార్యక్రమ షెడ్యూల్‌ను నిర్ణయించిన క్రమంలో యుద్ద ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేసారు. భవన సముదాయానికి తుది మెరుగులు దిద్ది ప్రారంభోత్స వానికి సిద్ధం చేసారు. మానుకోటలో ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన వివరాలను మంత్రి సత్యవతిరాథోడ్ మీడియాకు వెల్లడించారు. ఈనెల 12 ఉదయం 10.30 గంటలకు సిఎం హెలీకాప్టర్‌లో మహబూబాబాద్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి నేరుగా బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయ భవనం వద్దకు వెళ్లి 10.45కు భవన ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత అక్కడి నుండి బయలుదేరి నూతన కలెక్టరేట్ భవనం వద్దకు చేరుకొని 11 గంటలకు నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. అదే ప్రాంగణంలో 11.30 గంటల నుండి 12.40 వరకు నిర్వహించే సభలో సిఎం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత భోజనం చేసి 2 గంటలకు తిరిగి హెలీక్యాప్టర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తరలివెళతారు.

**భారీ పోలీసు బందోబస్తు...**

మహబూబాబాద్‌లో సిఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కూడా అమలు చేయనున్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుండి మహబూబాబాద్‌కు చేరుకునే ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ స్థలాలకు తరలించే విశయంలో రూట్ మా ్యప్ సిద్ధం చేసి ప్రకటించారు. బందోబస్తుకు సంబంధించిన వివరాలను ఎస్పీ కార్యాలయం విడుదల చేసింది. ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆధ్వర్యంలో మొత్తం 1600 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ముగ్గురు ఎస్పీలు, నలుగురు అడిషనల్ ఎస్పీలు, 17 మంది డిఎస్పీలు, 63 మంది సిఐలు, 160 మంది ఎస్ఐలు బందోబస్తును పర్యవేక్షించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు

## అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా అంబాల ఆర్యరాజు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 11:**

మండల కేంద్రంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకులు మేకల చేరాలు ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మేకల చేరాలు మాట్లాడుతూ చురుకుగా సంఘంకోసం కష్టపడే వ్యక్తి అంబాల ఆర్యరాజు అని ఇప్పటి వరకు సంఘం కోసం తన భాద్యతను నిర్విరామంగా



నిర్వహించాడని అందుకే అధ్యక్ష భాధ్యతను అప్పజెప్పినట్లు తెలిపాడు. అనంతరం ఆర్యరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ భాధ్యతను అప్పగించిన మండల జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అబివృద్ధికోసం అహర్నిషలు కృషి చేస్తానని మండల ప్రజలను కలుపుకుని మందకు వెల్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి తూముల సదానందం, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అరూరి గట్టుమల్లు షౌండేషన్ సహాకారంతో ముగ్గులపోటీ

### కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 11:**

గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ లోని అల్లిపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురల ష్కరించుకుని అరూరి గట్టుమల్లు షౌండేషన్ సహాకారంతో ముగ్గులపోటీ నిర్వహించడం జరిగిందని కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ అన్నారు. బుధవారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దోపతి జయపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు స్థానిక డివిజన్ మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపోందిన ప్రదమ, ద్వితీయ. తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లపూర గ్రామశాఖ అద్యక్షుడు పోతుగంటి రాజశేఖర్, గ్రామ కార్యదర్శి చిరంజీవి, మహిళలు లక్క రాణి, లావణ్య, అరుణ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## దండెపల్లిలో రైలు ఢీకొని గొర్రెలు మృతి



**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 11:**

మండలోని దండె పల్లి గ్రామ శివారులో రైల్వే గేటు సమీపంలో గేటు దాటుతుండగా అతి వేగంగా వస్తున్న రైలు ఢీకొని సుమారు అరవై ఐదు గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి మాదాం భిక్షపతి కన్నీరు పర్యంతం అయ్యాడు. గొర్రెల మందే జీవనాధారంగా బతుకుతున్న గొర్రెల యజమానికి ప్రమాదావాశాత్తు జరిగిన సంఘటల ద్వారా ఆర్థిక నష్టం వాటిల్లడంతో దిక్కుతోచని పరిస్థితికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక సిఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్ సంఘటన స్థలానికి విచారణ చేపట్టి పంచనామా చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-నగర మేయర్, ఎమ్మెల్యే, కమీషనర్**

**-కార్పోరేటర్లు, అధికారులు, నోడల్ అధికారులతో సన్నాహక సమావేశం**



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 18 నుంచి అమలు చేయనున్న కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్లు సూచించారు. బుధవారం కుడా సమావేశ మందిరంలో జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన వరంగల్జిల్లాలోని జీడబ్ల్యూ ఎంసీ పరిధిలో గల వార్డులలో నిర్వహించే కంటి వెలుగు-2 సన్నాహక సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పోరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్య, మున్సిపల్ నోడల్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 18నుంచి జరుగనున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కంటి వెలుగు 2 కార్యక్రమం జనవరి 18న ప్రారంభమైన వారికి అద్దాలు కూడా ఇవ్వడం, వారు తీసుకోవాల్సిన పోషకాహారాలు, జాగ్రత్తలు సూచించడం జరుగుతుందన్నారు. ఇది కేవలం ఒక కంటి వెలుగు కార్యక్రమమే కాదు, నిరుపేదల జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమమన్నారు. తెలంగాణలో అంధత్వానికి గురైన, కంటి సమస్యలున్న ప్రతీ ఒక్కరికీ, నాణ్యత కలిగిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కంటి సమస్య ఉన్న ప్రతీ ఒక్కరికీ లబ్ది చేకూర్చే విధంగా కార్యాచరణ రూపొందించి, అర్హులను ఉచిత కంటి పరీక్ష శిబిరానికి తప్పక చేర్చడం మన అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. కంటి వెలుగు సీఎం కేసీఆర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వం నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ కంటి వెలుగు ముఖ్య ఉద్దేశమని కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అద్దాలను పంపిణీ చేసేందుకు కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. కంటి వెలుగు మన ఇంటి వెలుగు అని 18 సంవత్సరాలు నిండిన వారు వరంగల్ జిల్లాలోని జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా నగర కమీషనర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని జీడబ్ల్యూఎంసీ పరిధిలో గల 32 డివిజన్లలో శిబిరాలు ఏర్పాటు చేయుటకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. 100 రోజుల పాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజల సౌకర్యార్థం 32 డివిజన్లలోని 49 లొకేషన్లలో మొత్తం 17మెడికల్ టీంల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ప్రతి శిబిరానికి జీడబ్ల్యూఎంసీ వైద్య ఆరోగ్యశాఖ నుంచి నోడల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. జీడబ్ల్యూఎంసీ మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్ల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి గోపాల్ రావు, అదనపుకమీషనర్ రవీందర్ యాదవ్, ఎంహెచ్ఓ రాజేష్, కార్పోరేటర్లు, నోడల్అధికారులు పాల్గొన్నారు.

# సేవా దానం చెయ్యాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 11:**
మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో అనాధ వృద్ధురాలి గృహాన్ని బుధవారం సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం ఎల్కతుర్తి బస్టాండ్లో దిక్కుతోచని స్థితిలో ఒ వృద్ధురాలిని కాజీపేట ఎసిపి శ్రీనివాస్ చేసి మానవతా దృక్పతంతో చలించి వారి ఆధ్వర్యంలో స్థానిక ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై.జె పరమేష్ ఇతర పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రుల సహాయ సహకారాలతో ఆ వృద్ధురాలికి ఉండడానికి నివాస గృహాన్ని నిర్మించి ఇచ్చారు. ఒక మంచి కార్యక్రమానికి సంకల్పించిన వెంటనే మండలానికి సంబందించిన ప్రతి ఒక్కరూ చేయూతను వృద్ధురాలికి ఆర్థిక సహాయాన్ని అందివ్వడానికి సహకరించడం సంతోష కరమని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.


# అట్టహాసంగా ప్రారంభమైన సద్గురు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎన్ఎన్ ట్రస్ట్ చైర్మన్ వాణి ఆధ్వర్యంలో ఓరుగల్లులో కన్నుల పండువగా శ్రీ త్యాగరాజ కీర్తనలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి రాధాకృష్ణ గార్డెన్ వరకు మేళతాళాలతో కోలాటాలు, డప్పు వాయిద్యాలతో త్యాగరాజ స్వామి వారి నగర సంకీర్తన అంగరంగ వైభంగా సాగింది. అనంతరం రాధాకృష్ణ గార్డెన్లో జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామివారి ఉత్సవాలని నిర్వహిస్తున్నామని గతంలో కాకతీయ వారసులను తీసుకొచ్చి కాకతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్నీ ఇంత గొప్పగా నిర్వహించడానికి ప్రోత్సహించిన భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు శేషుకు అంతేకాకుండా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు విచ్చేసిన పండితులకు, కళాకారులకు, గాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్, కార్పోరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**-పాల్గొన్న స్థానిక కార్పోరేటర్లు**



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ఆధ్వర్యంలో ప్రచురించిన కాలమానిని బుధవారం శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకుల కోసం సీఎం కేసీఆర్ 250యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించారని, వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ప్రభుత్వ అధికారులు నిర్వహించడం జరుగుతుందని, మోడ్రన్ దోబీఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్మిస్తుందని, రజక ఆత్మగౌరవ భవనాలు కూడా హైదరాబాద్ మేడిపల్లి నల్గొండ వరంగల్లో ప్రభుత్వం కేసీఆర్ చొరవతో నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రజక వృత్తిదారులకు మౌళిక సౌకర్యాలుసంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించాలని కోరారు. రానున్న రోజుల్లో రజకులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బస్వరాజు కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, డాక్టర్ మదు చందర్, కొండమీది రాజన్ బాబు, కన్నతల్లి ఫౌండేషన్ చైర్మన్, రజక వృత్తిదారుల సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ అక్కెనపల్లి, సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అయిశ్రీ కాస్మాటిక్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**హసన్పర్తి ప్రభాతవార్త జనవరి 11:**




హన్మకొండ నగరంలో నూతన హంగులతో రూపుదిద్దుకున్న అయిశ్రీ కాస్మాటిక్ క్లినిక్ను వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు అరూరి రమేష్ ప్రారంభించాడు. తన కుమార్తె అయిన దామెరుప్పుల కావ్యశ్రీ ఏర్పాటు చేసి కాస్మాటిక్ క్లినిక్ను స్వయంగా ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని తన కాళ్లపై తను నిబడి స్వయం కృషితో అభివృద్ధి కావాలను కోవడం అబినందించ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్య క్షుడు పావుశెట్టి శ్రీధర్, సీనియరన నాయకులు వల్లాల యాదగిరి, సివిల్ కాంట్రాక్ట్ కుమార్, జనగాని సంపత్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు,

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

**వేలేరు ప్రభాతవార్త జనవరి 11:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగును విజయవంతం చేయాలని ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం వేలేరు మండల గ్రామంలో రైతు వేదికలో ఎంపిపి కేశరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 18రుండి నిర్వ హించనున్న కంటి వెలుగు కార్యక్రమంకు మండల ప్రజలు సద్విని యోగం చేసుకుని విజయ వంతం చేయాలని అన్నారు. అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కెసిఆర్ కృషి చేస్తున్నారని గ్రామాల మండలాల ప్రజలు ప్రతి ఒక్కరు కంటి పరీక్షు చేయించు కోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో కళ్ల అద్దాలు, రీడింగ్ గ్లాసులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లోని రేషన్ షాపు కేంద్రాల్లో, గ్రామ పంచాయితి కార్యాలయాల్లో సెలవు దినాల్లో మినహా వర్కింగ్ రోజుల్లో ఉదయం 9గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు అధికారులు అందు బాటులో ఉండి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చాడ సరిత, డిప్యూటీ డిఅండ్హెచ్వో యాకుబ్ పాషా, వైస్ ఎంపిపి అంగోతు సంపత్, ఆత్మ చైర్మన్ వీర్తి వెంకటేశ్వర్లు, ఎంపిడివో జవహార్ రెడ్డి, తహశీల్దార్ సమ్మయ్య, కో ఆప్షన్ సభ్యులు జానీ, పిహెచ్సి డా.ఆనంద్ కుమార్, సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ పార్టీలోకి మహిళలు చేరికలు



**ఖిల్లా వరంగల్, జనవరి 11, ప్రభాతవార్త:**
బిఎస్పీ నాయకురాలు పోతు నూరి మౌనిక వరంగల్ మండల మహిళా కన్వీనర్ ఆధ్వర్యంలో బుధవారం బిఎస్పీ పార్టీలోకి పలువురు మహిళలు చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జన్ను భరత్, వరంగల్ తూర్పు అధ్యక్షులు సోమ లక్ష్మి, వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్లు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి కొన్ని సంవత్సరాలవుతున్నా ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా బిసిలకు రావలసిన హక్కును కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిసిలకు సరైన న్యాయం చేయాలన్నారు. వరంగల్ లేబర్ కాలనీకి చెందిన 12 మంది మహిళలను పార్టీలోకి కార్యకర్తలు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శం కంటివెలుగు కార్యక్రమం

**- ఎమ్మెల్యే రాజయ్య**

**జఫర్‌గడ్, జనవరి11 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, మండల, గ్రామస్థాయిలో కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్‌హాల్‌లో ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన జఫర్‌గడ్ మండలానికి సంబంధించిన రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంపై నిర్వహించిన కంటి వెలుగు మండలస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఏ కార్యక్రమమైనా రాజకీయ కోణంలో కాకుండా ప్రజల కోణంలో మాత్రమే ఆలోచించి ప్రజా హిత కార్యక్రమాలను ప్రారం భించి విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఈనెల 18వ తేదీన 2వ విడత కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించ బోతున్న దృష్ట్యా ధర్మసాగర్ మండలంలో రెండవ విడత కంటి వెలుగు ప్రోగ్రాం విజయవంతం చేయడానికి మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహి ంచడం జరుగుతుందని



తెలిపారు. రాష్ట్రంలో కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఒకపెద్ద కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరు గుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రనజా ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలు, మహిళా సంఘాలు, పార్టీశ్రేణులు రెండవ విడత కంటివెలుగు కార్య క్రమంపై విస్తృత ప్రచారం చేయాలని సూచిం చారు. కంటివెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఐ స్క్రీనింగ్ పథకం మని, దీనిని దిగ్విజయంగా పూర్తిచేస్తే గిన్నిస్‌బుక్ ఆఫ్‌రికార్డ్స్ నందు నమోదు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ కొడారి కనకయ్య, ఎంపీడీవో శ్రీధర్, స్వామి, తహసీల్దార్ స్వప్న, మండల వైద్యాధికారి రాజు పాల్గొన్నారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న సీఎంకేసీఆర్

**- క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిదాయకంగా ఉండాలి - నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది**

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి11 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రాజన్న యువసేన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రికెట్ ఆడి క్రీడాకారులలో జోష్ నింపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగివున్న క్రికెట్ క్రీడానైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో డాక్టర్ రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారుల మధ్య



ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలే తప్ప విద్వేషపూరితమైన పోటీ ఉండరాదని సూచించారు. క్రీడలవల్ల మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యత పెరుగుతుందన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతీ గ్రామంలో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడలునిర్వహిస్తున్న రాజన్న యువసేన సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, సర్పంచ్ కొంగరవి, ఎంపీటీసీ మునిపెల్లి సుధాకర్, ఉపసర్పంచ్ బొబ్బుల వంశీ, మండల అధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ పోలేపెల్లి రంజిత్‌రెడ్డి, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నీరాకు వేదామృతం పేరుపెడితే కించపరిచినట్లు ఎలాఅవుతుంది



**రఘునాథపల్లి, జనవరి11 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం గోపా మండల అధ్యక్షుడు పుల్లరవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గోపా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు జనగామ జిల్లా గోపా అధ్యక్షుడు అంజనేయులు హాజరై మాట్లాడుతూ ప్రకృతి పానీయమైన ఔషధ గుణాలు గల నీరాకు ప్రభుత్వం వేదామృతం అని పేరుపెడితే కించపరిచినట్లు ఎలా అవుతుందని ఆయన అన్నారు. నీరా ఆయుర్వేదానికి చెందినదనేవాస్తవాన్ని బ్రాహ్మణసంఘాలు గుర్తించాలన్నారు. పురాణాలను సాహిత్యాన్ని మన ఋషులు పూర్వపు సాహితీవేత్తలు తాటిచెట్టు ఆకులపైనే లిఖించినట్లు వేదాల్లో మరెన్నో పురాతన గ్రాంథాలలో లికించారన్నారు. బ్రాహ్మణసంఘాలు తమ అభ్యంతరాలను వెనక్కు తీసుకుని గౌడ సంఘాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడకులస్తులు ఐక్యతగా ముందుకు సాగుతూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు వై.కుమార్‌గౌడ్, మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, నామాలబుచ్చయ్య, బైరగోని శ్రీనివాసగౌడ్, సుధగాని సంజీవ్, గైని శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాస్, వంగ శ్రీనివాస్, మల్కపురం శ్రీకాంత్, గడ్డమీది కిరణ్, నాసగోని శ్రీనివాస్, మాచర్ల ఎనివాస్, దుబ్బాక నగేష్, కార్తిక్, మల్కాపురం అన్వేష్, భాస్కర్, రంగురాజు, సురుగు హరీష్, పూజారి నరేష్, అజయ్ పాల్గొన్నారు.

# గాలిగుట్ట తండాకు బీటీరోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యే

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి11 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామాల మధ్యగల గాలి గుట్ట తండాక్రాస్ వద్దనుంచి గాలిగుట్ట తండా వరకు బీటీరోడ్డును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంజూరు చేయించడం జరిగింది. ఈ మేరకు ఐటీడీఏ సీఈ ఎం. శంకర్, ఏఈ వి.పుల్లయ్య బుధ వారం గాలిగుట్టతండాకు వెళ్లే పాతరోడ్డును బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిట్టెగూడెం గ్రాముసర్పంచ్ బానోతు రవీందం నాయక్ మాట్లాడుతూ గాలిగుట్ట తండా వాసుల ఇబ్బందులు చూడ లేక వారి సౌకర్యార్థం బీటీరోడ్డు నిర్మాణానికి ఐటీడీఏ నిధుల నుంచి ఒకోటి రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేరాజయ్యకు కృతజ్ఞతలు తెలియచేశారు. సహ కరించిన వైస్ ఎంపీపీ చలా సుధీర్‌రెడ్డి, జిట్టెగూడెం గ్రామ సర్పంచ్ మాలోతు లలిత హన్మంత్ నాయక్‌లకు రవీందం నాయక్ ధన్యవాదాలు వ్యక్తంచేశారు.



## జనగామ వార్త



# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**-డీసీఎస్‌వో రోజారాణి**



**జనగామ టౌన్, జనవరి11 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని మార్కెట్‌యార్డులో బుధవారం ఒక ఇంటి షటర్లో అక్రమంగా పీడీఎఫ్ బియ్యంను నూకలుగా మార్చి ఎలాంటి అనుమానాలు రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడుకు తరలిస్తున్న ముఠాను పక్కాసమాచారంతో పట్టుకున్నట్లు డీసీఎస్‌వో ఎం.రోజారాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించామని దాడుల్లో 500బ్యాగులు, 17బ్యాగ్‌ల్లో 8క్వింటాళ్ల నూకలు పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి అనుమానాలు రాకుండా పీడీఎఫ్ బియ్యంను నూకలుగా మార్చి సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని అందులో నూకలుగా మార్చే యంత్రాలు సామాగ్రి దానికి సంబంధించిన వస్తువులను గుర్తించి సీల్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో దొరికి బియ్యాన్ని, నూకలు జనగామ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి లారీని పోలీస్‌లకు అప్పగించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పీడీఎఫ్ బియ్యం అక్రమంగా తరలించినా, అమ్మినా, కొనుగోలు చేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం నూకలు అక్రమ తరలింపుకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా తమకు తెలియచేయాలని రోజారాణి సూచించారు. ఈ అక్రమ రవాణాలో భాగస్వాములైన కాసులమ్మ, నాగులు, లింగమూర్తి, వెంకటేశ్‌లపై క్రిమినల్ కేసునమోదు చేసి కలెక్టర్‌కు నివేదిక అందించామన్నారు. దాడులలో పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, లక్ష్మీనాయక్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలి



**కొడకండ్ల, జనవరి11 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధ వారం గ్రామసభలో సర్పంచ్ పసునూరి మధుసూదన్ మాట్లా డుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను వైద్యసిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, వార్డుసభ్యులను కోరారు. గ్రామంలో కంటిచూపుతో బాధపడుతున్న ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని రెండవ విడత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1500బృందాలను ఏర్పాటు చేసిందని, పరీక్షలు చేసిన వెంటనే అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని, ఈనెల 18న మన గ్రామంలో ప్రారంభమవుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, ఎంపీటీసీలు కె.విజయలక్ష్మీ, అమరేందర్‌రెడ్డి, అందె యాకన్న, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నసీర్, గ్రామ ఉపసర్పంచ్ బోయిని రమేష్, కార్యదర్శి గంట శ్రీను, వార్డుసభ్యులు వీరస్వామి, కె.హరీష్,షెన్నా, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ జె.సురేష్, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా సీఎం పర్యటనను జయప్రదం చేస్తాం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**కొత్తగూడెం, జనవరి 11 - (ప్రభాతవార్త):** సమిష్టిగా సీఎం కేసీఆర్ కొత్తగూడెం పర్యటనను జయప్రదం చేస్తామని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే కలెక్టరేట్ పనులు పూర్తి చేశామన్నారు. కొత్తగూడెం వస్తున్న వనమా అని సీఎం కేసీఆర్ ఫోనర్‌లో మాట్లాడటం నామీద మరింత బాధ్యత పెంచిందని, సీఎం రాక సందర్భంగా పట్టణం అంతా గులాబీమయం చేశామన్నారు. నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ మన జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నారని అన్నారు. సీఎం కృషితోనే మన జిల్లాకు మెడికల్, నర్సింగ్ కాలేజీలు, నూతన కలెక్టరేట్ మంజూరు అయిందని అన్నారు. నా జీవితాంతం సీఎంకు రుణపడి ఉంటానని, పేద ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారని అన్నారు. సీఎం కార్యక్రమానికి మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, జిల్లా ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, మెచ్చ నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, దిండిగల రాజేందర్‌లు హాజరవుతారని అన్నారు.

# అక్రమ అరెస్టులు ఖండించిన బీజేపీ నాయకులు



**మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 11:** మణుగూరు పోలీస్ శాఖ అధికారులు అక్రమంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడాన్ని ఆ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ బుధవారం తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ కావాలనే భయంతో బీజేపీ నాయకులను ఎదుర్కోలేక అక్రమార్గంలో పోలీసుల ప్రమేయంతో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధించనంత మాత్రనా భయపడేది లేదన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదన్నారు. కేసీఆర్ నిరంకుశ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని, తెలంగాణ ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భద్రాద్రి రామయ్యకు ఇస్తానన్న రూ.100 కోట్లు ఎక్కడ ఉన్నాయని, ఏ మోహం పెట్టుకుని భద్రాద్రి జిల్లాలోకి అడుగు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా నిర్బంధించిన వారిని వెంటనే పోలీసులు విడిచిపెట్టాలన్నారు.

**ముందస్తు అరెస్టులు హేయం...**

రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో బీఎస్పీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం హేయమైన చర్య అని, ప్రశ్నించే గొంతుకలను అనిచివేయాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని బీఎస్పీ పినపాక నియోజకవర్గ ఇంచార్జి నాయకులు అలెం కోటి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో, ఇప్పుడు సీఎం కేసీఆర్ పర్యటనలో భాగంగా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజావ్యతిరేక విధానం అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ పాలన అంతం అవుతుందని, వచ్చేది బహుజనుల రాజ్యమే అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్వే భూములకు భూములు సీఎం చేతులమీదుగా పట్టాలివ్వాలి:సీపీయం



**సారపాక, (ప్రభాతవార్త) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక సుందరయ్య నగర్‌లో సీపీయం ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి గురువారం 12న కలెక్టర్ కార్యాలయాన్ని ఓపెనింగ్ రోజునా బూర్గంపహాడ్ మండలంలో భూములు సర్వే చేసిన భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు బలవంతంగా లాక్కున్న పోడు భూములకు కూడా సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని, స్థలం లేని వారికి ఇళ్ల స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని, స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల గోదావరి వరదలకు నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేల రాలేదని, వరద బాధిత కుటుంబాలకు అందరికీ ఇవ్వాలని, గోదావరి వరదలు గ్రామాలపై పడకుండా కరకట్ట నిర్మించాలని ముఖ్యమంత్రిని కోరారు. లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, ఎస్.కె.అబిదా, కొవ్వలూరి విలాసాగర్, రజిని, నాగమణి, సుశీల, కుమార్, చంద్ర, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి -సిపిఎం



**భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం కొత్తగూడెం వస్తున్న నేపథ్యంలో భద్రాచలంలో సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. గత పది రోజులుగా హాస్టల్ డైలీ వర్కర్లు తమ ఐదవ నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ సమ్మె చేస్తుంటే వారిని, వారికి మద్దతుగా ఉన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, పట్టణ నాయకులు నాగరాజు, 20 మంది హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్‌ని అరెస్ట్ చేసి దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికం అని మండి పడ్డారు. అరెస్ట్ చేసిన నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నేత్రనందపర్వంగా రామయ్య రాపత్తోత్సవం



**భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :** భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవం బుధవారం దేవస్థానం ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో నేత్రనందపర్వంగా సాగింది. శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను వేదపండితుల మంత్రోచ్ఛరణలు, జయజయ ధ్వానుల నడుమ బేడామండపం వద్దకు తీసుకుని వచ్చారు. బేడ మండపంలో ఆశీనులు అయిన శ్రీస్వామి వారికి వేదపండితులు ప్రత్యేక పూజాకార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహల నడుమ జరిగింది.



## మణుగూరు సబ్ డివిజన్‌లో ఐటీ దాడులు

**-పలు కీలక పత్రాలు స్వాధీనం**

**మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 11:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్‌లో ఓ వ్యాపార సంస్థ లక్ష్యంగా ఐటీ దాడులు జరిగాయి. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం మణుగూరు, అశ్వాపురం మండలాలతోపాటు పలు ప్రాంతాల్లో ప్రముఖ వ్యాపార సంస్థకు చెందిన వ్యక్తుల ఇళ్లు, కార్యాలయాలపై మూడు ఐటీ బృందాలు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. రియల్ ఎస్టేట్, స్టీల్ సిండికేట్, మద్యం వ్యాపారాలతోపాటు ఫైనాన్స్ తదితర కీలక వ్యాపారాలు నిర్వహిస్తున్న సంస్థపై ఈ దాడులు జరగడంతో పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరు పట్టణంలో కలకలం రేపింది. ఐటీ దాడుల సందర్భంగా సదరు వ్యాపార సంస్థకు చెందిన పలు వ్యాపార లావాదేవీల పత్రాలు, కీలక డాక్యుమెంట్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడులతో మణుగూరు వ్యాపారులు అప్రమత్తమై తమ వ్యాపార లావాదేవీలకు సంబంధించిన పత్రాలు ఇతర ప్రాంతాలకు తరలించినట్లు తెలిసింది.

## లింగమంతుల జాతరకు వసతులు కల్పించాలని వినతి

**అశ్వాపురం,జనవరి11,(ప్రభాతవార్త.**



ఫిబ్రవరి 5వ తారీఖునుండి రేగులగండిలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ భవాని లింగమంతుల జాతరకు రోడ్డు,నీరు,కరెంటు సదుపాయాలు కల్పించాలని బుధవారం సింగరేణి కాలరీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ టి లక్ష్మీపతిగౌడ్ పీకే ఓసీ,డి వెంకటేశ్వర్లు ఏజీఎం సివిల్ కు జాతర కమిటి సభ్యులు వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన వారు జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీసభ్యులు తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో జాతర కమిటి అధ్యక్షులు లంకెల రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి గంట గోవర్దన్ యాదవ్,గౌరవ అధ్యక్షులు మేకల ఆదిలింగయ్య యాదవ్,బొబ్బల నాగేశ్వరరావు,గౌరవ సలహాదారు రెడ్డిబోయిన సైదులు యాదవ్,సాయిల సురేష్ యాదవ్,ఉపాధ్యక్షులు కడారి నరేష్ యాదవ్,నూకల లింగయ్య యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగి మల్లికార్జున్ యాదవ్,గౌరవసభ్యులు తూము సత్యనారాయణ యాదవ్,చంద్రకాని వినీల్ యాదవ్ పాల్గొన్నారు.

## పిల్లలకు ఆహార నియమాలను పాటించాలి

**గార్ల, జనవరి11 ప్రభాతవార్త:**



నవజాత శిశువుల సంరక్షణ, పిల్లలకు ఆహారం అందిచడానికి తీసుకోవాల్సిన నియమాలను సక్రమంగా పాటించాలని సిడిపిఓ ఎల్లమ్మ అంగన్‌వాడి టీచర్లకు సూచించారు. మాడ్యూల్స్ శిక్షణలో భాగంగా బుధవారం గార్ల, ముల్కనూరు సెక్టార్ అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆమే ముఖ అతిధజగా పాల్గొని అవగాహన శిక్షణను అందించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం పిల్లలకు అందించే ఆహారంపై నియమాలను అందించి అవగాహన కల్పించడం జరుగుతందన్నారు. నవజాత శిశువుకు తీసుకోవాల్సిన సంరక్షణ నియమాలు, అదనపు ఆహారంను 7నెలల నుండి పిల్లలకు ఏవిధంగా ప్రారంభించాలని, ఎలాంటి ఆహారాన్ని ఎన్నిమార్లు అలవాటు చేయాలనే అంశాలను క్షుణ్ణంగా వివరించడమే కాక రోల్‌ప్లే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శారధ పిసి చక్రవర్తి, తదితరులన్నారు.

## గర్మిళ్లపల్లిలో జడ్పీ నిధులతో బోరు

**ఐనవోలు,జనవరి11,ప్రభాతవార్త**

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ స్మశానవాటిక ఆవరణంలో జడ్పీ నిధుల ద్వారా రూ.1.50లక్షతో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు బోరు వేయించారు.అలాగే నర్సింహులగూడెం గ్రామంలో జడ్పీ నిధులు రూ.5లక్షలతో అంజనేయస్వామి ఆలయం నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు వేశారు.కార్యక్రమాలకు జడీ ్ప వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై అక్కడే ఉండి వేయించారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు గండి మల్లిక రమేష్,కట్కూరి సునిత,ఎంపీటీసీ బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి,పోలేపల్లి సరిత శంకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం మందు ఆల్ పెన్షనర్స్ ధర్నా

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్లకు 1వ తేదికే పెన్షన్స్ ఇవ్వాలని, మూడు డీఏలను వెంటనే ఇప్పించాలని, ఆర్‌టిసి బస్సులలో ఛార్జిలో 40% రాయితీ ఇవ్వాలని, పిఆర్‌సీ కొత్త కమిటీ నియమించాలని, ఇన్‌కమ్ టాక్స్ రూ.10లక్షలకు పెంచాలని, తదితర కొర్కెలతో కూడిన మెమోరాండంను భద్రాచలం ఆర్‌డివో రత్నకళ్యాణికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎల్‌వీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఎంవీఎస్‌ఎస్ నారాయణ, డి.కృష్ణమూర్తి, మంగయ్య ఆధ్వర్యంలో సమర్పించారు. ముందుగా పెన్షనర్లు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్ర సుబ్బయ్య, నాళం సత్యనారాయణ, ఐలయ్య, ముత్తయ్య, ఏటకాని సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు, టి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి

**-జెట్టి వెంకటరాజు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

1/70 చట్టం అమలులో ఉన్న భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలను ప్రభుత్వ అధికారులు నిలుపుదల చేసి ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బట్టల వ్యాపారీ అక్రమంగా ఎస్టీ మహిళ పేరు మీద ఉన్న భూమిలో బహుళ అంతస్తుల ఇంటి నిర్మాణం చేస్తున్నాడని, చట్టానికి వ్యతిరేకంగా బహుళ అంతస్తులు కడుతున్న అతనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణంపై దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అట్టి నిర్మాణాలు నిలుపుదల చేయాలని జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు.

# కేసిఆర్ బహిరంగ సభను బిఆర్ఎస్ శ్రేణులు జయప్రదం చేయాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త :**



జనవరి 18న ఖమ్మం పట్టణంలో జరిగే సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను బిఆర్ఎస్ శ్రేణులు జయప్రదం చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్‌రోడ్‌లో గల పార్టీ కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.



సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ జాతీయ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి క్షేత్రస్థాయి నుండి పార్టీ కార్యకర్తలను, అభిమానులను, గ్రామకమిటీ అధ్యక్షుడు, సభ్యులు మండల స్థాయి పలువురు ప్రజాప్రతినిధులు, పోలింగ్ బూత్ ఏజెంట్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు బాధ్యతలు తీసుకుని భారీగా తరలించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీటీసీలు కాయం శేఖర్, చింతపంటి సత్యం, సర్పంచ్‌లు మొగిలిపల్లి నర్సింహారావు, బాడిశ మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పీఏసీఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు రవిశేఖర్‌శర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, సీనియర్ నాయకుడు దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, బెదడ సురేందర్, ఎగ్గడి శ్రీరామ్, కటకం గణేష్, వడ్లకొండ శ్రీను, చిన్నారి, సోంపల్లి తిరుపతి, గాండ్ల అశోక్, అనుబంధ సంఘాల అధ్యక్షుడు, కార్యకర్తల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



నాలుగు సంవత్సరాల కాలంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైందని, వెంటనే మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిముద్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. గిరిజనులకు పోడు భూమి పట్టాలు ఇవ్వలేదని, భద్రాచలానికి 100 కోట్లు హామీ నెరవేర్చలేదని, అలాగే నిరుద్యోగ భృతి, గోదావరి వరద ప్రాంతాలలో రూ.10వేలు సహాయం అందలేదని, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఏ ముఖం పెట్టుకుని జిల్లాకు కేసీఆర్ వస్తున్నారు అని ప్రశ్నించారు.

## సీఎం హామీలు నెరవేర్చాలని ప్రజాపంథా ప్రదర్శన, ధర్నా

**ములకలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూపా భాస్కర్ మాట్లాడుతూ సొంత స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి, సొంత స్థలం లేని వారికి ప్రభుత్వం స్థలం ఇవ్వాలని, 57 ఏళ్లు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలని, పోడుసాగుదారులకు పట్టాలివ్వాలని కొత్తగూడెం పర్యటనలో వీటిపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. తొలుత ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, పి.లక్ష్మణ్, మండల నాయకులు నూపా సరోజిని, కొర్సా రామకృష్ణ, నకిరికంటి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా సమస్యలపై సీఎం దృష్టిసారించాలి

**కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం జిల్లాకు వస్తున్న నేపద్యంలో ఇక్కడి సమస్యలపైదృష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. స్థానిక శేషగిరిభవన్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో జిల్లా స్థాయి కార్యాలయాన్ని ఒకచోటకు తెచ్చే విధంగా నూతన భవనం నిర్మాణం చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవంతోనే సరిపెట్టుకోకుండా ఇక్కడి సమస్యలను పరిష్కరించాల్సినర అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో పోడు సమస్య ప్రధానంగా ఉందని, 2.92 లక్షల ఎకరాలు పోడు భూమి పేదల సాగులో ఉందని అన్నారు. మొత్తం 14 ప్రధాన అంశాలను పేర్కొంటూ సీపీఐ జిల్లా సమితి తరపున సీఎంకు వినతిపత్రం అందించనున్నట్లు చెప్పారు.

## సీపీఐ నేత వాడే నగేష్ మృతి

**ములకలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నల్లమూడికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు వాడే నగేష్ బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, నాయకులు నగేష్‌పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సీపీఐలో గత 40 ఏళ్లు నిస్వార్ధంగా సేవలందించిన దళ నాయకుడు గిరిప్రసాద్ కొరియర్‌గా వాడే నగేష్ పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జబ్బార్, వీరునాయక్, బాలకృష్ణ, రంజిత్, బొడ్డు కృష్ణ, చిన్న నగేష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఈవో మౌనికపై విచారణ

**ములకలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :**

ములకలపల్లి రైతువేదికకు జిల్లా వ్యవసాయాధికారి విచారణకు వచ్చారు. ఏఈవో మౌనిక గతంలో రైతులు ఇచ్చిన ఫిర్యాదులు, ఏఈవో, ఏవో, ఏడీఏపై ఇచ్చిన ఫిర్యాదుల గురించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. రైతులు ఊకంటి రవికుమార్, తోటకూరి మురళి, ముదిగొండ ప్రశాంత్, చెనగాని వినోద్, వంటశాల రవి, ముదిగొండ రాంబాబు, రైతులు పాల్గొని ఏఈవో మౌనిక విధుల్లో చేరినప్పటి నుంచి ఎప్పుడూ కూడా అందుబాటులో లేరని, ఫోన్‌కు కూడా స్పందించలేదని, పంట నమోదు తప్పుగా చేసిందని, రైతుబీమా కోసం వచ్చిన రైతులకు అందుబాటులో లేకుండా చాలా రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని ఆ విచారణ అధికారికి వివరించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ముఖ్యమంత్రి కేసీఆర్ బిసిలకి ఏం చేశారో చెప్పాలి?

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

*మహబూబాబాద్ నెట్రోపాలిసెంటర్, జనవరి 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బిసిలకి ఏం చేశారో చెప్పాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రశ్నించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ జిల్లాకు రానున్న నేపథ్యంలో ఎనిమిదేండ్ల పాలనలో బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడుతున్నారన్నారు. బీహార్ తరహాలో బిసిల గణన చేపట్టి వారి అభ్యున్నతికి పాటుపడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా బిసిల బతుకుల్లో వెలుగు లేదన్నారు. విద్య వైద్యారోగ్య, ఉద్యోగ పదోన్నతులలో తీవ్ర అసమానతలకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బిసిలకు కేటాయిస్తున్న అరకొర నిధులు సైతం పేపర్ల వరకే పరిమితమవుతున్నాయన్నారు. ప్రభుత్వంలోని బిసి ప్రజాప్రతినిధులకు బిసిల గురించి మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఎప్పటికప్పుడు బిసిల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ విభజించు పాలించు అనే రీతిలో ప్రభుత్వాలు కుయుక్తులు పన్నుతూనే ఉన్నారన్నారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బిసిలు తమ హక్కుల కోసం, భవిష్యత్తు కోసం ఉద్యమించకుంటే రోడ్డున పడాల్సిన దుస్థితి వస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఆలోచించి అడుగు వేసి హక్కుల కోసం నగారా మోగించాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:*

నేడు మహబూబాబాద్ జిల్లాకు విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జిల్లా అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు డిమాండు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పట్టాలివ్వాలని, 2013లో ఏర్పాటుచేసిన పిజి కళాశాలకు స్వంతం భవనం ఏర్పాటుచేయాలని, గార్ల, రాంపురం మధ్య పాకాల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని, ఆదేవిధంగా గార్ల మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న 30 పడకల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కృషి చేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో టిడిపి మహబూబాబాద్ ఇంచార్జి భూక్య సునీత మంగీలాల్, మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ వెంకటేశ్వర్లు, సుతారపు వెంకట నారాయణ, ఎంపీటీసి కొండపల్లి రామచంద్రమ్మ, టిడిపి మండలాధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ పార్లమెంటు అధ్యక్షులు హరికిషన్, పాల్గొన్నారు.

## గడప గడపకు రాహుల్‌గాంధి సందేశం



*గార్ల, జనవరి11 ప్రభాతవార్త:*

భారత్ జోడోమేళా పేరుతో ఈనెల26 నుండి హాత్‌సే హాత్ జోడోయాత్ర ద్వారా యువతను లక్ష్యంగా చేసుకొని ప్రతి గడప గడపకు రాహుల్ సందేశం చేరవేయుటకు విధిగా కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు. బుధవారం పార్టి ముఖ్యనాయకుల "సమావేశంలో మాట్లాడుతు ఈనెల26 నుండి చేయి చేయి కలుపుదాం యాత్రలు రెండు నెలల పాటు జరుగుతాయని స్పష్టం చేశారు. బ్లాక్‌లోని ప్రతిగ్రామ పోలింగ్‌బూత్ వరకు యాత్రలు చేరనున్నాయని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ముల్కనూరు ఎంపిటిసి మాలోత్ వెంకట్‌లాల్, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, గార్ల ఎంపిటిసి పసుపులేటి సుజాత, యూత్‌నాయకులు గుగులోత్ శ్రీనివాస్, శంషాద్‌బేగం, భీముడు, మండారాముగౌడ్, వశ్య, జవా ్వజి శ్రీనివాస్ అర్జున, మాణిక్యరావు, పార్వతి, కమల, వినోద, నాయకులున్నారు.

## శబరిమలైకు అయ్యప్ప మాలధారణ స్వాములు

*గార్ల, జనవరి11 ప్రభాతవార్త:*

అయ్యప్పమాలధారణ ధరించి స్వామివారి ఇరుముడు తీసుకొని స్వాములు బుధవారం శబరిమలైకు బయలుదురారు. పాతపోచారం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూక్య మోతిలాల్, నూకల నరేష్‌రెడ్డి, జాటోత్ ఝాన్సిలక్ష్మీ, లింగాల భాస్కర్, పూజలు నిర్వహించారు గురుస్వాములు కంద్రాతి వెంకటేశ్వర్లు, మల్లికంటి శ్రీనివాస్ స్వాములు భక్తిశ్రద్ధలతో మాలధారణ అయ్యప్ప స్వాములకు ఇరుముడులు వేశారు. అనంతరం 800మందికి అన్నదానం చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



*మహబూబాబాద్ రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:*

స్వామి వివేకానంద 160 జయంతి సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్‌లో బుధవారం స్వామి వివేకానంద జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ యోజన కన్వీనర్ నలసాని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని, ,ఆయన అడుగుజాడల్లో నడిచి సమాజ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా కూడారై మహోత్సవం

*గార్ల, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనా రాయణ స్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి, అమ్మవారలకు కూడారై మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. బుధవారం ఉదయం వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు శ్రీలక్ష్మీనా రాయణస్వామి, అమ్మవారికి భక్తులచే భక్తిశ్రద్ధలతో కూడారై మహోత్సవాన్ని జరిపించారు. శ్రీ ఆకారంలో 108 గంగాళములు వాటిలో దివ్య పాయసాన్ని ఉంచి అమ్మవారికి, స్వామివారికి నైవేద్యం సమర్పించారు. మంగళ శాసన చే ఈనాటి అనేపాశురాన్ని భక్తులందరిచే పాడించి పాశుర విశిష్టత అర్చకులు వివరించారు. దివ్య పాయసాన్ని భక్తులు గోవింద నామస్మరణాలతో స్వీకరించారు. మహిళా భక్తులు పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, పుల్లఖండం కుమారి, నాగమాల, పుల్లఖండ ం పార్వతి, పర్చూరి కనకమ్మ, కంఠం లక్ష్మీ, భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్, చందా మేనేశ్వరావు, పుల్లఖండం రాంబాబు, పర్చూరి కుటుంబరావు, రంగారావు, తదితరులున్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

*గార్ల, జనవరి11 ప్రభాతవార్త:*

సీతారామా ప్రాజెక్టు నిర్మాణ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతుసంఘం మండల నాయకులు భాగం లోకేశ్వరరావు, కందునూరి శ్రీనివాస్,లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న మండల పరిధి పుల్లూరు, బుద్దారం రెవిన్యూ ప్రాంతాల రైతులతో కలిసి బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. సుమారు 125 చిన్న,సన్నకారు రైతులకు ఎకరాకు 10.50లక్షల రూపాయలు నష్టపరిహారం మూడు నెలలలోపు చెల్లిస్తామని రెవిన్యూ ఉన్నతాధికారులు చెప్పి మూడు సంవత్సరాల వ్యవధిలో కేవలం 10మంది రైతులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారన్నారు. ఎన్నో దఫాలుగా ఆందోళనలు, రెవిన్యూ, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించి కోరుకున్నామని, అంతేకాకుండా దోర్నకల్ పర్యటమీద వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి వినతి చేసినా నేటివరకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



*మరిపెడ, జనవరి 11, ప్రభాతవార్త:*

జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతారాం పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రిటైర్డ్ ఉద్యోగుల మండల కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.సీతారాం మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై తలపెట్టిన జిల్లా నుండి గంగపుత్ర భవన్‌లో ఈ నెల 18న జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా నలు మూలల నుండి అత్యధికంగా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వీరయ్య, వెంకటయ్య, ఇద్దయ్య, కొమురయ్య, వెంకన్న, వాల్య, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్ల షెడ్యూల్ ఖరారు

*మరిపెడ, జనవరి 11, ప్రభాతవార్త:*

ప్రభుత్వం మోడల పాఠశాలల అడ్మిషన్లకు 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖరారు చేసిందని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి అడ్మిషన్ పరీక్షతో పాటు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 11వ తేది నుండి ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. హాల్‌టికెట్లను ఏప్రిల్ 8వ తేదీన తీసుకొని ఏప్రిల్ 16వ తేదీన ఆయా మండలాల్లో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదావకాశాన్ని మోడల్ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న చైర్మన్

*మహబూబాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:*



జమాండ్లపల్లి మున్సిపాలిటీలో పంప్ ఆపరేట ర్గా పనిచేస్తున్న కుక్క మూడి ఉప్పలయ్య బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామో హన్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి ఉప్పలయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పలయ్య అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం చేశారు. చైర్మన్ వెంట వార్డు కౌన్సిలర్లు బండి ఇందిరా వెంకన్న, జ్యోత్స్న శివ, నాయకులు కర్పూరపు గోపి, మంగళంపెల్లి రాజ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



*కురవి, జనవరి 11, ప్రభాతవార్త:*

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె. ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని గుండ్రాతి మడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా సంగారెడ్డిలో యుటిఎఫ్ నిర్వహించే రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా యుటిఎఫ్ కార్యకర్తలందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, కార్యదర్శి లక్ష్మణ్ రావు, కొత్త ఎల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూడలేని మూర్ఖులు కిషన్‌రెడ్డి, రేవంత్ రెడ్డిలు

**కెసిఆర్ పాలనలో మానుకోట అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 11*

కెసిఆర్ పాలనలో మానుకోట శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, దీనితో పాటు తెలంగాణ ప్రతి పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అభివృద్ధి చెందుతున్నాయని,అభివృద్ధిని హర్షించకుండా, అవాక్కులు, చవాక్కులు పలికే అభివృద్ధిని చూడలేని మూర్ఖులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు . బుధవారం జిల్లాలో నూతనంగా నిర్మాణం చేపట్టి, ముఖ్యమంత్రి కేసిఆర్‌చే నేడు ప్రారంభించనున్న కలెక్టర్ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్‌రావు, ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జిల్లా పరిషత్ చైర్మెన్ అంగోతు బిందులతో కలిసి ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలైనప్పటికి ఏపార్టీలు చేయలేని అభివృద్ధిని సిఎం కేసిఆర్ కేవలం కొన్ని సంవత్సరాల్లోనే చేసి చూపించారన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని కోరి ఎన్నికల మానిపెస్టోలో పెట్టని అనేక అంశాలను కూడ చేపట్టి అభివృద్ధి చేస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలో అభివృద్ధి ఏలా ఉందో కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలతో అభివృద్ధి ఏలా ఉందో చూసుకోండని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అదికంగా లేకుండా రాజకీయాల నుండి తప్పుకుంటానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిలకు బహిరంగ సవాల్ విసిరారు. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక అభివృద్ధి మీకు కనపడుట లేదా అని చమత్కరించారు. కేంద్రం ప్రకటించిన స్వచ్ గ్రామ అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయని గుర్తుకు చేశారు. కేంద్రప్రభుత్వ నిధులు మళ్ళించామని అంటున్నారు, ఎక్కడ మళ్ళించామో నిరూపించడానికి చర్చకు సిద్ధమా అన్నారు. కేంద్రం నుండి సర్పంచ్‌లకు రావల్సిన 11వందల కోట్లు ఆపడం ఏమిటని ప్రశ్నించారు ? కేంద్రప్రభుత్వ నిబంధనలతో సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్తున్నారన్నారు. సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిని తనతో వచ్చి చూడాలని బిజెపి,కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్రశ్రేణి నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సాధారణ ప్రసవాలపై అవగాహన

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరిండెంట్ మహేష్‌రావు మాట్లాడుతూ మొదటి కాన్పు మహిళలకు నార్మల్ డెలివరీ వల్ల జరిగే లాభాలు ప్రయోజనాలు తెలిపారు. ప్రతిఒక్కరూ ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జన్మిస్తే ఉయ్యాల అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్.మహేష్‌రావు, డాక్టర్ చైతన్య సుధ, డాక్టర్ సింధు, డాక్టర్ జ్యోతి, హెడ్ నర్సు స్టెల్లా, భాగ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిపై భయంతోనే అహంకారపు మాటలు

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

*వేములవాడ, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీపై ఉన్న భయంతోనే మంత్రి కేటీఆర్ అహంకారపు మాటలు మాట్లాడారని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. బుధవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటిఆర్ సెస్ ఎన్నికల గురించి బండి సంజయ్ గురించి, బిజెపి పార్టీపైన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సెస్ ఎన్నికల్లో బిజెపికి 30 శాతం ఓట్లతో బిఆర్ఎస్‌కి వణుకు పుట్టిందని, బిజెపి అభ్యర్థులు గెలిచిన స్థానాలను అధికారాన్ని అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగం చేసి ఓడించారని ఆరోపించారు. బిజెపి ఇచ్చిన నిధులపై చర్చకు వచ్చే దమ్ములేదని, బిజెపి అంటే భయం లేనిదే ఎన్నికలు ఉన్న దగ్గర లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సెస్ ఎన్నికల్లో ట్రైలర్ చూపించారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసలు సినిమా చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, అధికార ప్రతినిధి గోపు బాలరాజు, నాయకులు అన్నారం శ్రీనివాస్, సుదర్శన్ యాదవ్, రామతీర్థపు హరీష్, సగ్గ రాహుల్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాల కోసమే గురుకులాల అభివృద్ధి

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన ఇమ్యూనిటీస్ మ్యాట్రీస్, స్కూల్ బ్యాగ్, బెల్ట్, సూట్, తదితర వస్తు సామాగ్రి ఐదు వందల ఇరవై అయిదు మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకే పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం సీఎం కేసీఆర్ గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, దానికి తోడుగా ఏ ప్రాంత విద్యార్థులైనా మన తెలంగాణా బిడ్డలే కాబట్టి ఇక్కడి ప్రజా ప్రతినిధులుగా విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుంటామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి సేవ చేసే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. గురుకులంలో ఈ విద్యాసంవత్సరంలోనే ఇంటర్మీడియెట్ తరగతులు ప్రారంభించామని తెలంగాణ ప్రభుత్వం కేజీ టు పీజీలో భాగంగా దశల వారీగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఈ ప్రాంత నాయకులు అహర్నిశలు సేవ చేయడానికి సిద్ధంగా ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని మా పాఠశాల విద్యార్థుల ప్రతిభను చాటడం ద్వారా మీకు కృతజ్ఞతను తెలుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు, ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సురేందర్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి : డిటిఎఫ్

*నెల్లికుదురు, జనవరి 11, ప్రభావార్త*

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని డిటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు రాజు అన్నారు. బుధవారం మండల



కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎచ్ఎం ఖలీద్, ఎంపిపిఎస్ పాఠశాల ఎచ్ఎం ఇంద్రసేనా రెడ్డిలతో కలిసి డిటిఎఫ్ 2023 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉపాధ్యాయుల బకాయి కరువు భత్యం చెల్లించాలని, పిఆర్‌సి, ఏరియల్స్ బిల్లులు ఇవ్వాలని పలు డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భోనగిరి కుమారస్వామి, దామెర రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు శ్రీరాం రమేష్, ఎర్ర కుమారస్వామి, రాగి రమేష్, కడెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతికి అన్‌లైన్ ధరఖాస్తులు స్వీకారం

*నెల్లికుదురు, జనవరి 11, ప్రభావార్త*



మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షతోపాటుగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఏర్పడబోయ్యే ఖాళీలను భర్తి చేయడం కోసం అన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు మోడల స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. బుధ వారం విలేకరులతో మాట్లా డుతూ...అన్‌లైన్‌లో ధంఖాస్తు చేసుకోడానికి జనవరి 10, 2023 నుండి 15 పిబ్రవరి 2023వరకు చేసుకో వచ్చు నన్నారు. ఏప్రిల్ 08 నుండి హాల్‌టికట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. పరీక్ష తేది ఏప్రిల్ 16, పరీక్ష కేంద్రం స్థానిక మోడల్‌స్కూల్‌లో ఉంటుందన్నారు. 6వ తరగతికి ఉదయం, సాయిత్రం 7 నుండి 10వ తరగతికి పరీక్ష నిర్వహి ంచబడునన్నారు. ప్రవేశ పరీక్ష పీజు అన్‌లైన్ ధరఖాస్తుకు ఓసిలకు రూ. 2 వందలు, బిసి,ఎస్సీ, ఎస్టీ, పిఎచ్‌సీ, ఈడబ్లుఎస్ విద్యార్థులకు రూ.125గా చెల్లించాలన్నారు.ఈ అవకాశాంను మండలంలోని వివిద గ్రామాల్లోని యుపిఎస్ పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సెస్ డైరెక్టర్‌కు సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి సెస్ డైరెక్టర్‌గా గెలుపొందిన పొన్నాల శ్రీనివాస్‌రావును బుధ వారం ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమ లాకర్‌లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మటకం తిరుపతి, మల్లేశం, పిట్టల రమేష్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ గ్రామీణ బ్యాంకు, జిల్లెల్ల శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ఎస్బీఐ లైఫ్, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, తదితర ఇన్సూరెన్స్ పథకాలపైన ప్రజలకు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ జీవితానికి లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. ఈ ఇన్సూరెన్స్ పథకాలు మనకు ఆరోగ్యం పరిస్థితి బాగా లేనప్పుడు అత్యవసర సమయంలో ఉపయోగపడుతాయని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు అధికారి డిడిఎం మనోహర్‌రెడ్డి, టిజిబి రీజినల్ మేనేజర్ గంగాధర్, టీజీబీ జిల్లెల్ల బ్రాంచ్ మేనేజర్ సురేందర్, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఖాతాదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన సర్పంచ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం పెల్లపహాడ్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం దివిస్ లేబరేటరీ వారి సహకారంతో ఉచిత వాటర్ ఫిల్టర్‌ను సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు ఫిల్టర్ వాటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యం మంచిగా ఉండాలంటే ఆహారంతోపాటు నీరు కూడా చాలా అవసరమని మంచి వాటర్ తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. వాటర్ ఫిల్టర్‌కు సహకరించిన దివిస్ లేబరేటరీ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వీణ, ఉపాధ్యాయులు జయలక్ష్మి, మంజుల, హారతి, బాలకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ దండుబోయిన పోచమల్లు గ్రామస్తులు దాసరి మల్లేష్, స్కూల్ అటెండర్ రాములమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



# విక్రం ఆశయాలను కొనసాగించాలి

## స్థూపావిష్కరణ చేసిన నాయకులు




**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త**

పేద ప్రజల విముక్తికి ప్రజా యుద్ధ పంథా సరైన మార్గమని ప్రజలను ఆ దిశగా నడిపించడానికి కృషి చేసిన ఆదివాసీ ముద్దు బిడ్డ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటి సభ్యుడు పెనక వెంకన్న అలియాస్ విక్రం ఆశయాలను కొనసాగించాలని ఆ పార్టీ రాష్ట్ర సెక్రటరియేట్ సభ్యుడు చలపతిరావు అన్నారు. మండలంలోని జగన్నాయ కులగూడెం గ్రామానికి చెందిన విక్రం గత నెల 16న తన పొలం వద్ద పాముకాటుతో మృతి చెందగా పార్టీ ఆధ్వర్యంలో ఆ గ్రామ బస్టాండ్ వద్ద నిర్మించిన ఆయన స్మారక స్థూపాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గూడూరులో నిర్వహించిన సంతాపసభలో చలపతి రావు మాట్లాడుతూ గోదావరిలోయ ప్రాంతంలో విప్లవకారుల నాయకత్వాన లక్షలాది ఎకరాల పోడు భూములను పేద ప్రజలకు పంచి పెట్టడం జరిగిందని, ఈ క్రమంలో అనేక మంది తమ విలువైన ప్రాణాలను అర్పించడం జరిగిందని అన్నారు. ఆదివాసీలకు ప్రధానాధారమైన పోడు భూములను కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కార్పోరేట్ శక్తులకు, బహుళజాతి సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇలాంటి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడంలో, ఉద్యమ దిశగా ప్రజలందరిని సమీకరించడంలో విక్రం అగ్రభాగాన నిలిచడన్నారు. ఆదివాసీల భూము లను కాపాడడంలో ఫారెస్టు అధికారుల దౌర్జన్యాలను వ్యతి రేకించడంలో విక్రం పోషించిన పా త్ర అమోఘమన్నారు. ఆదివాసీలకు మనోధైర్యం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. విక్రం ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులర్పించడమవుతుందన్నారు. సంతాపసభకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ పార్టీ దాని అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు అందే మంగ, నందగిరి వెంకటేశ్వర్లు, జి.సక్రు, హెచ్ లింగ్యా, ఆలకుంట్ల సాయిలు, ఎస్కే బాబు, యాస నారాయణ, కవిత, సోమక్క, రజిత, పద్మ, పాపన్న, గణేష్, హరీష్, దేవేందర్, లింగన్న, యాకయ్య, భిక్షం, మురళి, వెంకనన, జీవన్, సాంబరాజు, తాజ్‌పాషా, వెంకటనర్సు, ఉపేందర్, జగత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిసాఫ్ట్‌బాల్ పోటీలకు మల్లంపల్లి విద్యార్థులు ఎంపిక



**దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కీర్తన, జనగాం కావ్యశ్రీ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఇటి స్వప్న మాట్లాడుతూ ఈ నెల 5న ఓ సిటి స్టేడియంలో వరంగల్ జిల్లా సీనియర్స్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో కీర్తన, జనగాం కావ్యశ్రీ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 12, 13వ తేదిల్లో నిర్మల్‌లో జరుగు రాష్ట్ర స్థాయి సాఫ్‌టబాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో మానసిక ఉల్లాం శారీరక దారుడ్యం పెంపొందుతుందన్నారు. ఆటలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై టిపియూఎస్ నిరంతర కృషి



**చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనలో తెలంగాణల ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడు తనవంతు కృషి చేస్తుందని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఫ్లోరెన్స్ అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీపీ యూఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల సాధనకే కాక విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విలువలు పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా తొలిమెట్టులో గణిత, తెలుగు వంటి సబ్జెక్టులలో ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అలాగే ఈ నూతన క్యాలెండర్ పలు అంశాలకు దిక్సూచిగా ఉందన్నారు. అనంతరం సంఘ బాద్యులు ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు గొడుగు శ్రీనివాస్, తంగళ్లపల్లి రమణయ్య, పూర్వ జిల్లా అధ్యక్షులు పిన్నింటి బాలాజీరావు, శ్రీనివాస్, రవికుమార్, ఎల్లయ్య, సర్వతిలు పాల్గొన్నారు.

## పాపయ్యపేట కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక





**చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటిని బుధవారం ఏర్పాటు చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా కంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కన్నం మదార్, బత్తిని యాకాంబ్రం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి నర్సింహస్వామి, కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా ఎండి. ఫయాజ్‌లు ఎన్నికయ్యారు. అలాగే యూత్ అధ్యక్షులుగా అన్నెబోయిన అనిల్, సభ్యులుగా కంచ అశోక్, అబ్బదాసి యాకయ్య, చందూరి రాజు, బుడిసె సుదర్శన్, మండల వెంకన్న, బుడిగె వెంకన్నలు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇంద్రారెడ్డి, మైనార్టీ సెల్ మండల అద్యక్షుడు అమిరోద్దిన్, వార్డు సభ్యులు మేడి సంతోష్, కంచె అశోక్, తాళ్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష రుసుము తేదీలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో డిగ్రీ మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు జనవరి 25లోపు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మొదటి సెమిస్టర్ పరీక్ష రుసుము చెల్లించవచ్చని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో సంప్రదించగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.




## గాజులగట్టులో యునాని వైద్యశిబిరం




**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో బుధవారం యునాని వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి ప్రాంగణంలో ఉన్న యునానీ డిస్పెన్సరీ వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పరిధిలో దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్ల నొప్పులు, బిపి, సుగర్, జలుబు తదితర వ్యాధులతో భాధ పడుతున్న వారిని గుర్తించి వారికి మందులు పంపిణి చేసారు. వైద్య శిబిరంలో 114 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. శిబిర నిర్వహణ అనంతరం పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు వాటి నివారణకు సంబంధించి గ్రామంలో అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, సూపర్‌వైజర్ షానుబేగం, హెచ్ఎలు దాసు, వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం వనమాల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జడ్పిఫ్లోర్‌లీడర్ పరామర్శ



**నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బిరు ముత్యమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె వెంట నెక్కొండ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నెక్కొండ ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, చల్ల చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ బొంపెల్లి రాజేశ్వరరావు, జల్లె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కలు నాటిన వైద్యులు



**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త**

గూడూరులో నిర్వహిస్తున్న హోమియో వైద్య డిస్పెన్సరీ ప్రాంగణంలో బుధవారం వైద్యులు ఔషధ మొక్కలను నాటారు. ఇటీవల ఈ డిస్పెన్సరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ శశాంక సూచన మేరకు ఆయుష్ అధికారులు ఈ చర్యలు చేపట్టారు. యోగా శిక్షణ కొరకు నిర్మించిన షెడ్డు ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఈ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిహెచ్‌సి దంత వైద్యుడు ఎం. భరత్‌రెడ్డితో పాటు వైద్యులు స్రవంతి, శశిధర్‌రెడ్డి, రామకృష్ణ, రజిత, వసుంధర పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జీ20లోగో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త : భారతదేశం జీ20దేశాల అధ్యక్షత నేపథ్యంలో తెలంగాణ రాజ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త వ్యాసరచన, వక్తృత్వం, జీ20లోగో పోటీలలో కేయూ విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో రాష్ట్రస్థాయి ఎనిమిది బహుమతులు పొందినట్లు నోడల్ ఆఫీసర్ ఆచార్య కనకరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. వక్తృత్వ పోటీలో మొద టి బహుమతి హాసం రజాక్(ఆర్ట్స్ అండ్‌సైన్స్ కాలేజ్), రెండవ బహుమతి క్రుతికా ప్రియాచందన (మహిళ ఇంజనీరింగ్ కాలేజీ సీఎస్ఈ అండ్ ఐటీ డిపార్ట్‌మెంట్), రెండవ బహుమతి బి.చాము ండేశ్వరి (సరస్వతి డిగ్రీ కాలేజీ, ఖమ్మం), వ్యాసరచన పోటీలో తెలుగుమాధ్యమంలో టి.అంజలి దేవి (మహిళా ఇంజనీ రింగ్‌కాలేజీ), ఇంగ్లీష్ మాధ్యంలో బి.ధరణి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, యూనివర్శిటీ కాలేజీ), హిందీ మాధ్యమంలో జాయిదా తస్లీం (కేయూ డినరగీ కాలేజీ హన్మ కొండ), ఉర్దు మాధ్యమంలో సయ్య ద్ ఫర్హీన్, షైక్ అసమా సుల్తానా (ఎస్ఆర్ అండ్‌బిజీ ఎన్ఆర్‌కాలేజీ, ఖమ్మం), విజేతలకు జ్ఞాపిక, సర్టిఫి కెట్, నగదు పారితోషికంను గవర్న ర్ తమిళ్ సౌందర రాజన్ నుంచి అందుకున్నారు. వీరిని వీసీ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచా ర్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

# మంత్రి దయాకర్‌రావును కలిసిన ట్రస్ట్‌బోర్డు సభ్యులు

## మంత్రి,ఎమ్మెల్యే అరూరి,డిసిసిబి ఛైర్మన్ మార్నేనికి కృతజ్ఞతలు తెలిపిన సభ్యులు

ఐనవోలు,జనవరి10,ప్రభాతవార్త



ఐనవోలు శ్రీమల్లి కార్జునస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు నియ మితు లైన విషయం విది తమే. కాగా నూతనంగా నియమితులైన పాలకమండలి సభ్యులు పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో పాటు డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావులను బుధవారం హన్మకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం శాలువాలతో సత్కరి ంచారు.కలిసిన వారిలో మజ్జిగ జైపాల్,మందపురి రాజబాబు,పొన్న వీరస్వామి,బండి సాయిలు,రామిండ్ల స్వప్న,మెడిశెట్టి లక్ష్మణ్,ఆబర్ల సాయిలు,గోక రాజు,బొల్లెపల్లి వెంకటేశ్వర్లు,పాక ఉపేందర్,మండల సత్తయ్య,చెవ్వ రాజు,మండల సమ్మిరెడ్డి,దుప్పెల్లి శారదలు ఉన్నారు.

# నిర్ణిత లక్ష్యంలోగా పనులు పూర్తిచేయాలి

-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రభుత్వం నిధులు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్ణీత లక్ష్యం లోగా పనులు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జనగామ పట్టణంలోని 23వ వార్డు మోడ్రన్ మార్కెట్ తదితర అభివృద్ధిపనులను బుధ వారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం జనగామలో ప్రభుత్వం కల్పించిన అనేక సౌకర్యాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తూ వివిధ అభివృద్ధి పనులు చేపడుతుందని, నీర్ణిత లక్ష్యంలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రజిత, డీఈలను ఆదేశించారు. అనంతరం లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠవాలను తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కార్య క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. భోజనశా లలో త యారు చేస్తున్న భోజనం గురించి స్వయంగా పరిశీలించారు. విద్యా ర్థులకు నాణ్యమైన ఆహారం రుచి కరంగా అందించాలని ఆదేశిం చారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన విద్య సంస్కం ణల గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడుతూ అందు తున్న విద్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆహ్లా దకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని అందుకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జనగామ కమిషనర్ రజిత, డీఈ, ఉపాధ్యాయులు సం బంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

# కలెక్టర్‌ను కలిసిని సిపిఐ బృందం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

మండలంలోని పెద్దకోడెపాక రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 632, 633 ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి పరిరక్షించాలని కోరుతూ బుదవారం సిపిఎం నాయకులు జిల్లా కలెక్టర్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ శాయంపేట మండలంలోని పెద్దకొడపాక రెవిన్యూ పరిధిలోని కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములున్నాయన్నారు. ఇట్టి భూములు ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంత మంది భూకబ్జాదారులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి 632, 633 సర్వే నెంబర్లోని భూములకు హద్దులు నిర్ణయించి పరిరక్షించడంతో పాటు నిరుపేదల ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం పట్ల విచారణ జరిపించి హద్దులు నిర్ణయించాలని ఆర్వీవోకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య, శాయంపేట మండల నాయకులు మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



వేలేరు ప్రభాతవార్త జనవరి 11: మండలంలోని ఎర్రబెల్లి నుండి హవల్దార్ పల్లె వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటి రోడ్డు పనులను సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ సిడిఎఫ్ నిధులు సమారు 46లక్షల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గ్రామంలో ఎస్సీ కాలనీ, తండాలో సిసి రోడ్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లం సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్పల సతీష్, డిఈ సాంబశివ రెడ్డి, ఎఈ సంతోష్, వార్డు సబ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దామెర కార్యదర్శికి అరుదైన గౌరవం



ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 11: మండలంలోని దామెర గ్రామంలో గ్రామ కార్యదర్శిగి విదులు నిర్వహిస్తున్న గబ్బెట స్వామికి అరుదైప గౌరవం దక్కింది. స్వామి గ్రామ సెక్రెటరీగా విదులు నిర్వ హిస్తున్న క్రమంలో మార్త అను అనాధ వృద్ధ మహాళకు ఇందిరా నగర్‌లో కాజీపేట ఎసిపి శ్రీనివాస్ చేరదీసి ఉండడానికి ఇంటిని నిర్మించిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి స్థానిక గ్రామ ప్రజల మహిళల సహాకారంతో తనవంతు ఆర్దిక సహాయం అందివ్వడం వలన సెంట్రల్ జోన్ ఎసిపి అశోక్ కుమార్‌ను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి సత్కరించి అభినందించారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్



హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 11: మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన బుర్రరాజమొడిళి అనారోగ్యం తో బాదపడుతు చికిత్సకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని తన నివాసంలో రెండు లక్షల యాభైవేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్నాడని, ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధులకు ప్రాణాప్రాయ పరిస్థితిలో ఉన్న పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో అవసరానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బందు సమితి కోఆర్డినేటర్ అంచూరి విజయ్ కుమార్, ఎంపిటిసి ఆకుల ఇంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షులు బుర్రరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ తమ్మల రాజు, బిఆర్ఎస్ నాయకులు కార్యరకర్తలు తదతరులు పాల్గొన్నారు.